ఈరోజు
# తెలంగాణ
ప్రజల ఆయుధం..

## విలేకరులు కావలెను

ఈరోజు తెలంగాణ పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 141 మంగళవారం10-6-2025

# ఇప్పటికైతే ఓకే..!

## నిరాశలో సీనియర్లు.. ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి..

ఒకవైపు సంతోషం, మరోవైపు అసంతృప్తి.. ఇంకోవైపు బుజ్జగింపులు.. వెరసి రోజంతా హైడ్రామా నడిచింది. ఎవరు ప్రెస్‌మీట్ పెట్టి ఏం బాంబులు పేలుస్తారో అనుకున్నా, మీనాక్షి, మహేష్ చర్చలు ఫలించి అంతా సైలెంట్ అయ్యారు. మరి మంత్రిపదవి ఆశించిన వారికి ఏం హామీలిచ్చారు?. అసంతృప్తులు ఏం చెప్తున్నారు?. ఆ ముగ్గురికి ఎలాంటి శాఖలు దక్కబోతున్నాయ్.. అనేది ఆసక్తికరంగా మారింది. ఎన్నో నెలల ఎదురుచూపుల తర్వాత.. తెలంగాణ కేబినెట్ విస్తరణ ముగిసింది. బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ ముగ్గురికి అవకాశం ఇచ్చారు. ఊహించని విధంగా.. మంత్రి పదవులు వరించిన వారు ఫుల్ ఖుషీలో ఉన్నారు. గడ్డం వివేక్ (చెన్నూరు), అడ్లూరి లక్ష్మణ్(ధర్మపురి), వాకిటి శ్రీహరి ముదిరాజ్ (మక్తల్) మంత్రి పదవులు దక్కించుకున్నారు. ఏడాదిన్నరపాటు నాన్చి.. నాన్చి.. చివరకు ముగ్గురిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఎవ్వరినీ నొప్పించకుండా, ఇంకెవ్వరూ మాట్లాడకుండా.. సామాజిక సమీకరణలకు ప్రాధాన్యం ఇస్తూ.. వివేక్, అడ్లూరి లక్ష్మణ్, శ్రీహరిని అమాత్యులుగా చేశారు.

2





## బస్‌పాస్ ఛార్జీలు భారీగా పెంపు

హైదరాబాద్ : టిజిఎస్ ఆర్‌టిసి బస్ పాస్ చార్జీలను పెంచింది. సాధరణ ప్రజల జనరల్ బస్ పాస్‌లతో పాటు వి ద్యార్థులు బస్ పాస్ చార్జీలను సవరించింది. పెంచిన బస్ పాస్ చార్జీలు సోమవారం నుంచే అమలులోకి వచ్చాయి. టోల్ ప్లాజా ఛార్జీలను కూడా ఆర్‌టిసి సవరించింది. స్టూడెంట్ బస్ పాస్ చా ర్జీలు గత మూడు సంవత్సరాలుగా పెంచలేదని, పెరిగిన ఖర్చుల కారణంగా స్టూడెంట్ బస్ పాస్, సాధారణ ప్రయణికుల నెలవా రీ బస్ పాసుల ఛార్జీలను సవరించినట్లు యాజమాన్యం ప్రకటించింది. రూ. 1150 ఉన్న ఆర్డినరీ బస్ పాస్ ధరను రూ. 1400 లకు పెంచారు. రూ. 1300 ఉన్న మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధ రను రూ. 1600 లకు పెంచారు. రూ. 1450 ఉన్న మెట్రో డిల క్స్ పాస్ ను రూ. 1800లకు పెంచారు.గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఎసి పాస్ ధరలను ఆర్‌టిసి పెంచింది. హైదరాబాద్, సబర్బన్ ప్రాంతాలలో ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల రద్దీ ఎక్కువగా ఉంటున్నందున సిటీ ఆర్డినరీ బస్సులు ఓవర్లోడ్ అవుతున్నాయని, ఈ రద్దీని నివారించడానికి ఇప్పుడు అనుమతిస్తున్న సిటీ ఆర్డినరీ బస్సులతో పాటు హైదరాబాద్ నగరంలోని మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో కూడా విద్యార్థులను అనుమతించాలని బస్ పాస్ చార్జీలను పెంచుతూ సంస్థ నిర్ణయించింది. దశాబ్దాలుగా ప్రయాణికులు, విద్యార్థులు ఆర్టీసీని ఎంతగానో ఆదరిస్తున్నారని, సంస్థ తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారని, తమ కుటుంబం లాగా భావిస్తూ.. సంస్థకు వెన్నంటి ఉంటూ ప్రోత్సహిస్తున్నారని, ప్రజా రవాణా వ్యవస్థపై ఆదరాభిమానాలు చూపిస్తోన్న వారందరికీ యాజమాన్యం కృతజ్ఞతలు

మిగితా 2లో

## ఇంజినీర్లదే బాధ్యత

- మేడిగడ్డ ఎంపిక నాటి ప్రభుత్వానిదికాదు తుమ్మిడిహట్టి వద్ద నీటిలభ్యత లేదని సిడబ్లుసి చెప్పింది
- కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్‌లైడార్ సర్వే చేసి మూడుబ్యారేజీలను ప్రతిపాదించింది
- టెక్నోక్రాట్స్ నిర్ణయం మేరకేఅన్నారం, సుందిళ్ల ఇంజినీర్లడిటెయిల్ సర్వే ఆధారంగా బ్యారేజీలొకేషన్ మారింది నీళ్లు అమ్మిరుణాలు తీర్చాలని భావించాం

2లో



## ప్రభాకర్‌రావు మామూలోడు కాదు



2

## ఫోన్ ట్యాపింగ్‌తో నాకేం సంబంధం?



2


## దుర్గం చెరువుపై హైడ్రా నజర్



మాధాపూర్‌లో ని వరద ముప్పు ప్రాంతాలను హైడ్రా కమిషన ర్ ఏవి రంగనాథ్ సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నాలాల్లో వరద సాఫీగా సాగుతుం దా . ఎక్కడైనా ఆటంకాలున్నాయా అనే అంశాలను పరిశీలించారు. వర్షం పడితే నీట మునుగుతున్న నెక్టార్ గార్డెన్స్ పరిసరాలలో వర్షపు నీరు నిలవకుండా తీసుకోవాల్సిన చర్యలపై జీహెచ్ ఎంసీ, ఇరిగేషన్, జలమండలి అ ధికారులతో చర్చించారు. దుర్గం చెరువుకు ఎండాకాలంలో కూడా నీటి కొరత వుండదు క నుక.. వర్షాకాలంలో నీటి నిలువల స్థాయిని త గ్గిస్తే వరద పోటెత్తదని అధికారులు సూచించా రు. వర్షం పడితే నడుములోతు నీళ్లు తమ కాలనీలో నిలబడుతున్నాయని స్థానికులు కమిషన ర్‌కు విన్నవించారు. దుర్గం చెరువుకు ఇన్ ఫ్లో , ఔట్‌ఫ్లో ఎంతనే అంశాలను చెరువు చుట్టూ తి రిగి పరిశీలించారు. చెరువులోపలి తూముల ను, గేటులలను తిలకించారు. ఇందులో ఏ గే టు ఎత్తితే ఎంత నీరు వెళ్తుంది.. అనే అంశాల్ను అడిగి తెలుసుకున్నారు.%దుర్గం చెరువులో నీటిమట్టం నిర్ధారణకు ఇరిగేషన్, జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ నిర్ణయించారు. వరద కాలువులను విస్తరించాల్సిన అవసరం ఉన్నా.. వర్షాకాలంలో అయినా కొంతమేర తగ్గిస్తే మాదాపూర్ ప్రాంతంలో వరద ముప్పు తిగ్గించడానికి వీలవుతుందా అనే విషయంపైట్క ఇందులో చర్చించనున్నారు. దుర్గం

మిగితా 2లో

## ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోమావోల దుశ్చర్య



ఇటీవల కాలంలో అగ్ర నేతలతో సహా కిందిస్థాయి వారిని కోల్పోతూ ప్రతీకార చర్యతో రగిలిపోతున్న మావోయిస్టులు పోలీసు ఉన్నతాధికారిని బలి తీసుకున్నారు. ఇటీవల కాలంలో తీవ్రంగా నష్టపోయి అదునుకోసం ఎదురుచూస్తున్న మావోలు చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా, కుంటా ప్రాంతంలో సోమవారం ఉదయం ఐఇడి బాంబును అమర్చి పోలీసులను

మిగితా 2లో

# ఇప్పటికైతే ఓకే..!

కేబినెట్ విస్తరణలో సోషల్ కార్డును వాడారు. బీసీ, ఎస్సీలకు పెద్ద పీట వేశారు. దీంతో మంత్రి పదవులు దక్కించుకున్న వారితో గవర్నర్ ప్రమాణం చేయించారు. అయితే.. మంత్రివర్గ విస్తరణ జరిగినా.. కాంగ్రెస్ పార్టీలో రోజంతా టెన్షన్ కొనసాగింది. మంత్రి పదవులు ఆశించిన సీనియర్లకు నిరాశ ఎదురవ్వడంతో బుజ్జగింపులకు దిగారు కాంగ్రెస్ ముఖ్య నేతలు. కొందరికి పార్టీ పదవుల ఆఫర్‌తో పాటు.. మరో మూడు బెర్త్‌లు ఖాళీ ఉండటంతో.. అందులో అవకాశం ఇస్తామని చెప్పినట్లు తెలుస్తోంది.కొత్త మంత్రుల పేర్లు అనౌన్స్ కాగానే.. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు. రాజీనామా చేస్తానని కార్యకర్తల దగ్గర చర్చించిన.. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇంటికెళ్లి బుజ్జగించారు మీనాక్షి నటరాజన్. మీ సేవలను పార్టీ గుర్తిస్తుందని మీనాక్షి నచ్చజెప్పడంతో అలక వీడారు. పార్టీకి విధేయుడిగా ఉంటానని.. హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అన్నారు సుదర్శన్‌రెడ్డి. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావును సైతం కన్విన్స్ చేశారు మీనాక్షి నటరాజన్. రాబోయే రోజుల్లో అవకాశం దక్కుతుందని చెప్పడంతో అసంతృప్తి వీడారు. %మీూ% రాజగోపాల్‌రెడ్డితోనూ మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు. మీనాక్షి నటరాజన్, మంత్రి వివేక్ రాజగోపాల్ రెడ్డిని బుజ్జగించారు.హైదరాబాద్-రంగారెడ్డి జిల్లాల నుంచి మంత్రులు ఎవ్వరూ లేకపోవడంతో.. ఈసారి మంత్రివర్గంలో పక్కాగా చోటు దక్కుతుందనుకున్న మల్ రెడ్డి రంగారెడ్డి తీవ్ర నిరాశకు గురయ్యాడు. అనుచరులతో చర్చించి.. మీడియా ముందుకు వచ్చేందుకు రెడీ అవ్వగా.. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ఆయన ఇంటికి వెళ్లి బుజ్జగించారు. మీనాక్షి నటరాజన్ మల్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి నచ్చ జెప్పారు. పార్టీని కాపాడుకోవాలన్నదే తమ తాపత్రయం అన్నారు మల్ రెడ్డి. కాంగ్రెస్ అంటేనే ప్రజాస్వామ్యం ఎక్కువ.. మంత్రివర్గంపై భారీ ఆశలు పెట్టుకున్న సీనియర్లు.. ప్రస్తుత బుజ్జగింపులకు ఓకే అన్నా.. మున్ముందు ఎలా రియాక్ట్ అవుతారన్నది చూడాలి.ముగ్గురికి మంత్రి పదవులు దక్కడం.. వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరికి ఏ శాఖలు ఇవ్వబోతున్నారు?.. అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సీఎం దగ్గర శాఖలు కేటాయిస్తారా?. ఇతర మంత్రులకు తగ్గించి.. ఈ ముగ్గురికి కేటాయిస్తారా అన్నది సస్పెన్స్‌గా మారింది.. దీనికి మరికొన్ని గంటల్లో తెరపడే అవకాశం ఉంది. దీనిపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ ఢిల్లీకి వెళ్లనున్నారు. మంత్రుల శాఖలు, పార్టీ పదవుల పై చర్చించనున్నారు. మొత్తంగా హైకమాండ్ నిర్ణయం ఎలా ఉండబోతుంది?. ఎవరికి ఏ శాఖలు దక్కబోతున్నాయి

# బస్‌పాస్ ఛార్జీలు భారీగా పెంపు

తెలిపింది. బస్ పాస్, టోల్ ప్లాజా యూజర్ ఛార్జీల సవరణను స్వాగతించాలని సంస్థ కోరింది.

**టోల్ ప్లాజా యూజర్ ఛార్జీల సవరణ**

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతి ఏటా టోల్ పన్ను సవరిస్తోంది. టోల్ పన్నును సవరించినప్పుడల్లా ప్రయాణీకుల యూజర్ చార్జీలను పెంచుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసికి అనుమతించింది. ఈ మేరకు టోల్ ప్లాజా యూజర్ చార్జీని సవరించినట్లు సంస్థ ప్రకటించింది. ఈ టోల్ ప్లాజా యూజర్ చార్జీల పెంపు హైదరాబాద్ సిటీ రూట్‌లలో టోల్ ప్లాజా లేకపోవడం వల్ల ప్రభావం ఉండదు. టోల్ ప్లాజా మీదుగా వెళ్లే ప్రతి ప్రయాణీకుడి నుంచి మాత్రమే అదనంగా ప్రతి టోల్ ప్లాజాకు రూ. 10 సంస్థ వసూలు చేస్తుందని ఆర్‌టిసి వెల్లడించింది. టోల్ ప్లాజా మీదుగా ప్రయాణించక పోతే ఎలాంటి యూజర్ చార్జీ ఉండదని ప్రకటించింది.

**సవరించిన బస్ పాస్ ధరలు :**

క్ర.సం. బస్‌పాస్ రకం ప్రస్తుత స్టూడెంట్ బస్ పాస్ టారిఫ్ సవరించిన స్టూడెంట్ బస్ పాస్ టారిఫ్

నెలవారీ రూట్ పాస్‌లు %-% హైదరాబాద్ / వరంగల్ (సిటీ):

ఎ. 4 కి.మీ వరకు రూ. 150 రూ. 225

బి. 8 కి.మీ. వరకు రూ. 200 రూ. 300

సి. 12 కి.మీ వరకు రూ. 300 రూ. 450

డి. 18 కి.మీ. వరకు రూ. 390 రూ. 585

ఇ. 22 కి.మీ. వరకు రూ. 450 రూ. 675

నెలవారీ రూట్ పాస్‌లు (జిల్లాలు):

ఎ. 5 కిమీల వరకు రూ. 150 రూ. 225

బి. 10 కి.మీ వరకు రూ. 250 రూ. 375

సి. 15 కిమీల వరకు రూ. 300 రూ. 450

డి. 20 కి.మీ. వరకు రూ. 400 రూ. 600

ఇ. 25 కి.మీ. వరకు రూ. 450 రూ. 675

ఎఫ్. 30 కి.మీ. వరకు రూ. 500 రూ. 750

జి. 35 కి.మీ.ల వరకు రూ. 550 రూ. 825

విద్యార్థి జనరల్ బస్ టికెట్ (హైదరాబాద్/ వరంగల్ ):

ఎ. స్టూడెంట్ జనరల్ బస్ టికెట్ (నెలవారీ) రూ. 400 రూ. 600

జనరల్ బస్ టికెట్ నెలవారి బస్ పాసులు

ఎ. జనరల్ బస్ టికెట్ ఆర్డినరీ రూ. 1150 రూ. 1400

బి. జనరల్ బస్ టికెట్ మెట్రో ఎక్స్‌ప్రెస్ రూ. 1300 రూ. 1600

సి. జనరల్ బస్ టికెట్ మెట్రో డీలక్స్ రూ. 1450 రూ. 1800

# ఇంజినీర్లదే బాధ్యత

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ జస్టిస్ పిసి ఘోష్ విచారణకు సోమవారం మాజీ నీటిపారుదల శా ఖ మంత్రి, సిద్దిపేట ఎంఎల్‌ఎ తన్నీరు హరీష్‌రావు హాజరయ్యారు. దాదాపు 42 నిమిషాల పాటు జస్టిస్ ఘోష్ కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీష్‌రావును క్రాస్ ఎగ్జామిన్ చేశారు. మొదటగా హరీష్‌రావు తాను తెలుగు మీడియంలో చదువుకున్నానని, పూర్తిగా ఆంగ్లంలో కమిషన్‌కు వివరించలేనని విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వాదనలు నమోదు అవుతున్న తీరును తెరపై(గోడపై) చూస్తూ ని ధానంగా కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని జస్టిస్ ఘోష్ ఆయనకు స్పష్టం చేశారు. కమిషన్ ముం దు ఆయన ప్రమాణం చేసిన తదుపరి కమిషన్ క్రాస్ ఎగ్జామిన్ ప్రారంభించింది.

ప్రశ్న : మీరు ఏ కాలంలో నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు

జవాబు : తెలంగాణ తొలి కేబినేట్‌లో 2014 జూన్ 2వ తేదీ నుంచి 2018 నవంబర్ వరకు నీటిపారుదల శాఖ మంత్రిగా విధులు నిర్వహించా.

ప్రశ్న : ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేబినేట్ సబ్ కమిటి జీఓ 665 ప్రకారం ఏర్పాటు అయ్యింది కదా

జవాబు : తెలంగాణ ఆవిర్భావం తర్వాత అనేక ప్రాజెక్టులు అంతరాష్ట్ర వివాదాలు, నీటి కేటాయింపుల వివాదాలు ఉం డేవి. ప్రారంభంలో సెంట్రల్ వాటర్ కమిషన్(సిడబ్లూసి) అనుమతులు, నీటి కేటాయింపులు ఉన్న వాటిపై రాష్ట్ర ప్ర భుత్వం రీ ఇంజినీరింగ్ ద ఆన్ గోయింగ్ ప్రాజెక్టు కోసం మంత్రివర్గ ఉపసంఘాన్నిఏర్పాటుచేసింది. అందులో తనతో పాటు నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. సబ్ కమిటి ఒక మాండేట్ రికమండేషన్లతో రీ ఇంజినీరింగ్ ప్రాజెక్టులను సిఫార్సు చేసింది. పాత ప్రాణహిత చేవెళ్ల కన్ఫామ్ టు ఆదిలాబాద్ వరకు ఉంది. దానిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ళగా పేరు మార్చారు. రెండోవది కాళేశ్వరం. దీనికి ఏడు లింక్స్ ఉన్నాయి. సిడబ్లూసి తుమ్మిడిహట్టి వద్ద నీటిలభ్యత లేదని నిర్ధారించింది. దాంతో తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చాల్సి వచ్చింది.

జవాబు : వివరాలు నేను చెబుతాను, అందుకు సంబంధించి నాదగ్గర ఉన్న రికార్డులు సబ్‌మిట్ చేస్తాను. కొత్తగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తొలి నీటిపారుదల శాఖ మంత్రిగా సమీక్ష సమావేశాలు నిర్వహించాను. 2014 జులై 23వ తేదీన నీటిపారుదల శాఖ అధికారులు ఈఎన్‌సి, చీఫ్ ఇంజినీర్, నీటిపారుదల సలహాదారు విద్యాసాగర్‌రావులతో కలిసి ముంబాయికి వెళ్లి మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రి హసన్ ముష్రఫ్ తో సమావేశం అయ్యాము. ప్రాణాహిత ప్రాజెక్టు 7 లింక్స్, 27 ప్యాకేజీలను నిర్ధారించి టెండర్లను కూడా ఫైనల్ చేశామని మహారాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రికి వివరించాము. మహారాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకుంటే తమకు ఇబ్బంది కలుగుతుందని చెప్పాము. మహారాష్ట్ర రైతులకు నష్టపరిహారం కింద ఎంతైన ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్దమని కూడా వెల్లడించాం. కొత్తగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటైన 45 రోజుల వ్యవధిలోనే మహారాష్ట్రకు వెళ్లి అక్కడి ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపాము. ఈ సందర్భంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి పృధ్విరాజ్ చౌహాన్ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి రాసిన లేఖను మహారాష్ట్రనీటిపారుదల శాఖ మంత్రి హసన్ ముష్రఫ్ మాకు చూపించారని కమిషన్‌కు ఆ లేఖను చూపించి దానిలోని సారాంశాన్ని చదివి వినిపించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఏపి సిఎంకు రాసిన లేఖలోనే స్పష్టం చేశాం, గత ఏడు సంవత్సరాలుగా ఏపి ప్రభుత్వం అడుగుతున్నా మేము అంగీకరించడంలేదు అని ఆయన వెల్లడించారు. 2007లో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభమైంది. ఆ సమయంలో కేంద్రంలో యూపిఎ ప్రభుత్వం, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ మహారాష్ట్ర అందుకు అంగీకరించలేదు. అంతే కాకుండా మరో ఆరు, ఏడు నెలల్లో మహారాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరుగుతాయి, మీ(తెలంగాణ) విజ్ఞప్తిని ఏవిధంగా అంగీకరిస్తామని మహారాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హసన్ ముష్రఫ్ చెప్పారు. దాంతో మేము వెనక్కి తిరిగి వచ్చాం.2014 ఆగస్టు 16వ తేదీన మహారాష్ట్ర ఇరిగేషన్ ఇంజినీర్లతో తెలంగాణ ఇంజినీర్లతో సమావేశం నిర్వహించారు. 2014 డిసెంబర్ 23న మహారాష్ట్రలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రిగా గిరీష్ మహాజన్ బాధ్యతలు చేపట్టారు. సమస్య అంతరాష్ట్ర వివాదంగా ఉన్నందన నీటిపారుదల శాఖ మంత్రుల నిర్ణయంతో సాధ్యం కాదని, ఇరు రాష్ట్రాలు ముఖ్యమంత్రులు కలిసి మాట్లాడి తీసుకోవల్సిన నిర్ణయంగా సూచించారు. దాంతో తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మహారాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాశారు.

జవాబు : మహారాష్ట్ర ముఖ్యమంత్రి 2015 ఫిబ్రవరి 17వ తేదీన అపాయింట్‌మెంట్ ఇచ్చారు. అదే సమయంలో తెలంగాణకు చెందిన సిహెచ్.విద్యాసాగర్ రావు మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రాజ్ భవన్‌లో సమావేశం జరిగింది. ఇదే సందర్భంగా రైతుల నష్టపరిహారం ఎంతైనా ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్దంగా ఉందని చెప్పాం. కానీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ముంపు గ్రామాల ప్రజలు అంశంపై తానుకూడా ఆందోళనలు చేశానని, పాత ప్రభుత్వం ఇవ్వకపోతే తమ ప్రభుత్వం ఎలా ఇవ్వగలుగుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

హెడ్ నిర్ణయం జరగకుండా, సెంట్రల్ వాటర్ కమిషన్(సిడబ్లూసి)కి కాంగ్రెస్ ప్రభుత్వం డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్(డిపిఆర్) ఇచ్చి పట్టించుకోలేదు. అప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ యూపిఎ ప్రభుత్వం, మహారాష్ట్రలో, ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉండి కూడా ఒక్క ప్రాజెక్టు అనుమతి సాధించలేదు, ఒక్క అంతరాష్ట్ర ఒప్పందం చేసుకోలేదు, తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. ఆనాడు తెలంగాణ ప్రాంతం నుంచి మంత్రులుగా ఉన్న కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి పట్టించుకోలేదు.2015 మార్చి 4వ తేదీన సెంట్రల్ వాటర్ కమిషన్(సిడబ్లూసి) నుంచి తెలంగాణ ప్రభుత్వానికి లేఖ వచ్చింది. అందులో తుమ్మిడిహట్టి వద్ద 165 టిఎంసి నీటిలో 63 టిఎంసి నీటి కేటాయింపులు ఇతర ప్రాజెక్టులకు ఉన్నాయని, నీటిలభ్యత తగ్గుతుందని స్పష్టత ఇచ్చింది. అంతే కాకుండా మహారాష్ట్రలో ముంపుకు గురవుతున్న చోట చాప్రాల్ వైల్ లైఫ్ ఉందని, కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వశాఖ అనుమతులు కష్టమని, వైల్ లైఫ్ అనుమతులు లభించాలంటే కనీసం 10 సంవత్సరాలు అవుతుంది సిడబ్లూసి నుంచి వచ్చిన లేఖల్లో పేర్కొంది.జవాబు : మేడిగడ్డ ప్రాంతాన్ని ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా ఎంచుకుని నిర్మించారనేది వాస్తవం కాదు. సెంట్రల్ వాటర్ కమిషన్ తమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదు అని ప్రాజెక్టు నిర్మాణానికి ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖ రాసింది. (తెలంగాణ రిటైర్డ్ ఇంజినీర్స్ కాళేశ్వరం కమిషన్‌కు అందజేసిన లేఖను చదివి వినిపించారు. 2015 ఫిబ్రవరి 18వ తేదీన నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్(ఈఎన్సీ) నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శికి రాసిన లేఖలోని అంశాలను చదవివినిపించారు.) ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ ని బ్యారేజ్ నిర్మాణ స్థల ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ కోరారు. వాస్తవానికి ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టు డిజైన్ చేసింది కూడా వ్యాప్కోస్ సంస్థే. సిఎం కెసిఆర్ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ ప్రతిష్టాత్మకమైన లాడార్ సర్వే చేసి 2016 జనవరి 17న మూడు బ్యారేజిలను ప్రతిపాదించింది. వ్యాప్కోస్ సూచనల మేరకు డిపిఆర్‌లను రూపొందించి సెంట్రల్ వాటర్ కమిషన్‌కు పంపించాం.

ప్రశ్న : పరిపాలన అనుమతులు ఏవిధంగా తీసుకున్నారు

జవాబు : అన్నీ కేబినేట్ నిర్ణయాల మేరకే జరిగాయి. వ్యాప్కోస్ ఇచ్చిన రిపోర్టుపై కూడా మంత్రివర్గం ఆమోదం తీసుకుంది.

ప్రశ్న : మరి అన్నారం, సుందిళ్ల సంగతి

జవాబు : అన్నారం, సుందిళ్ల టెక్నోక్రాట్స్ నిర్ణయం, ప్రజాప్రతినిధులుగా మాకు సంబంధం లేదు. ఇంజనీర్ల డీటెయిల్ సర్వే ఆధారంగా బ్యారేజ్ లొకేషన్ మారింది. దేశంలో ఇలా అనేక ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో జరిగింది. స్థానికంగా ఉన్న పరిస్థితుల వల్ల, అటవీప్రాంతం ముంపు, గిరిజన ప్రాంతాల ముప్పు తదితర కారణాల వల్ల ప్రాజెక్టుల లొకేషన్ల మారిన ఉదంతాలు ఉన్నాయి.

ప్రశ్న : ఇంజినీరింగ్ రిపోర్టులు మీరు చూశారా

జవాబు : అవి టెక్నికల్ అంశాలు, ప్రభుత్వం అన్ని అధికారాలు హైపవర్ కమిటీకి ఇచ్చింది.

ప్రశ్న : కాళేశ్వరం కార్పొరేషన్ గురించి చెప్పండి

జవాబు : కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం.

ప్రశ్న : అంటే రూల్4(బి)

జవాబు : నీళ్లు, నిధులు, నియామకాలు అనేది మా ట్యాగ్. ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడ్డ కొత్త రాష్ట్రం. ప్రభుత్వానికి ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా కాళేశ్వరం కార్పొరేషన్ ను ఏర్పాటుచేయాల్సి వచ్చింది. తక్కువ వడ్డీతో ఆర్ఈసి, పిఎఫ్‌సి రుణాలు తీసుకున్నాం.

ప్రశ్న : కాళేశ్వరం కార్పొరేషన్ లోన్స్ రీపేమెంట్, జనరేటింగ్ రెవెన్యూ ఎలా అనుకున్నారు.

జవాబు : కాళేశ్వరం కార్పొరేషన్ తీసుకునే రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చింది. అర్బన్, రూరల్, ఇండస్ట్రియల్ వాటర్ యూసేజ్ ద్వారా వనరుల సమీకరణకు కార్యచరణ ఉంది. ఒక్కసారి కూడా డిఫాల్ట్ కాలేదు. 2019 నుంచి 2021 వరకు రెండేళ్లు కరోనా సమయం. నీటి వినియోగానికి కోకకోలా వంటి పెద్ద కంపెనీలు కూడా ముందుకు వచ్చాయి.

ప్రశ్న బీ టారీఫ్ ఆలస్యం అయ్యిందా

జవాబు : అది నాకు తెలిసి కొంత కాలం

ప్రశ్న : టెండర్లు ఫైనలైజేషన్ అయ్యాక ఎగ్జిక్యూషన్ ముందు కండిషన్లు ఏమైనా మార్చారా

జవాబు : డిపెండ్ అప్ ఆన్ ఫీల్డ్ కండిషన్

ప్రశ్న : ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు ప్రకారం చేశారా

జవాబు : ఎక్స్‌పర్ట్ కమిటీ మేడిగడ్డ నుంచి మిడ్‌మానేరు ప్రాధాన్యత ఇచ్చింది అని మ్యాప్ ద్వారా వివరించారు. అయితే మధ్యలో ఎన్‌టిపిసి, కోల్ మైన్స్ ఉన్నాయి. కాబట్టి సాధ్యంకాలేదు.

# రోడ్డు ప్రమాదంలో 15 మంది విద్యార్థులు మృతి

ఉత్తర మలేసియాలో యూనివర్శిటీ విద్యార్థులను క్యాంపస్‌కు తీసుకెళ్తున్న బస్సు ఓ మినీ వ్యాన్‌ను ఢీకొట్టడంతో 15 మంది విద్యార్థులు మరణించగా, పలువురు గాయపడ్డారు. ఉత్తరమలేసియా లోని సుల్తాన్ ఇద్రిస్ ఎడ్యుకేషనల్ యూనివర్శిటీకి చెందిన బస్సు విద్యార్థులతో వెళ్తుండగా, అదుపు తప్పి ముందు వెళ్తున్న మినీ వ్యాన్‌ను ఢీకొట్టి బోల్తాపడింది. దీంతో 13 మంది విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.సహాయక బృందాలు వెంటనే అక్కడకు వెళ్లి 30 మందికి పైగా క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఇద్దరు విద్యార్థులు మరణించారు. ప్రస్తుతం ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. మృతుల్లో అందరూ 21 నుంచి 23 ఏళ్ల మధ్య ఉన్నట్టు అధికారులు పేర్కొన్నారు.



మలేసియా ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీం ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున సహాయం చేయాలని ఉన్నత విద్యామంత్రిత్వశాఖను ఆదేశించారు.

## ప్రభాకర్‌రావు మామూలోడు కాదు

కరీంనగర్ : ఎస్‌ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు మామూలోడు కాదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కరీంనగర్ జిల్లా, చొప్పదండి ని యోజకవర్గంలో సోమవారం పర్యటించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రభాకర్‌రావు మాలాంటి అనేకమంది కార్యకర్తల ఉసురుపోసుకున్నాడు' అని మండిపడ్డారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కెసిఆర్ కుటుంబంతో కౌన్సెలింగ్ తంతు పూర్తయిందని అన్నారు. పథకం ప్రకారమే లొంగిపోయి విచారణకు హాజరయ్యారని పేర్కొన్నారు. విచారణలో ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎందుకంటే సిఎం రేవంత్ రెడ్డిపైనే కాదు%ౌ% తనతోపాటు కాం గ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ట్యా ప్ చేసిన ఘనుడని అన్నారు. 'ప్రభాకర్‌రావు వల్ల అనేకమంది జీవితాలు నాశనమైనయ్..ఎన్నో కుటుంబాలు రో డ్డున పడ్డాయ్' అని అన్నారు.

భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు%ౌ%ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకో లేని దుస్థితిని కల్పించారన్నారు. ఎవరి ఆదేశం మేరకు ఆయన ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై సీరియస్‌గా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని, 18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో విచారణ కూడా ముందుకు సాగలేదని అన్నారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు వినిపించాలని, ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌తో నాకేం సంబంధం?

హైదరాబాద్:ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంతో తనకేలాంటి సం బంధం లేదని స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు సిట్ అధికారులకు ఖరాకండిగా తేల్చిచెప్పా రు. ఇంతకాలం అమెరికాలో తలదాచుకున్న ప్రభాకర్‌రావు సోమవారం సిట్ విచారణకు హాజరయ్యారు. వెస్ట్‌జోన్ డిసిపి విజయ్ కుమార్ నేతృత్వంలో జూబ్లీహిల్స్ ఎసిపి వెంకటగిరి సహా ఐ దుగురు సభ్యుల బృందం ప్రభాకర్‌రావు ను 8 గంటలపాటు సుదీర్ఘంగా విచారించింది.ప్రభాకర్‌రావు స్టేట్‌మెంట్‌ను సిట్ బృందం వీడియో రికార్డింగ్ చేసింది. మొదటి రోజు విచారణ ముగిసిన అనంతరం ఈ నెల 11న మరోసారి విచారణ కు హాజరుకావాల్సిందిగా ప్రభాకర్‌రావును సిట్ ఆదేశించింది. ఈసారి విచారణకు వచ్చేటప్పుడు తన వెంట ల్యాప్ టాప్, మ్యాక్ బుక్‌తో పాటు అప్పట్లో ఉపయోగించిన రెండు సెల్ ఫోన్లను కూడా తీసుకరావాల్సిందిగా సిట్ సూచించింది. విచారణ సందర్భంగా ప్రభాకర్‌రావుపై సిట్ బృందం ప్రశ్నల వర్షం కురిపించినప్పటికీ ఆయన ఏమాత్రం తొణక బెణకకుండా ధీటుగా సమాధానం చెప్పినట్టు తెలిసింది. ఈ కేసులో నిందితులు తిరుపతన్న, రాధాకిషన్‌రావు, ప్రణీత్‌రావు, భుజంగరావు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారాలను ప్రభాకర్‌రావు ముందు ఉంచి సిట్ ప్రశ్నించినట్లు సమాచారం.

ఫోన్‌లు ట్యాప్ చేయాలని తాను ఎవరికీ ఆదేశాలు ఇవ్వలేదని, తాను అలా ఆదేశాలు ఇచ్చినట్లు ఆధారాలు ఉంటే చూపించాల్సిందిగా ప్రభాకర్‌రావు ఎదురు ప్రశ్నించారని తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ చేయాలంటే దానికో రివ్యూ కమిటీ ఉంటుందని, ఆ కమి టీలో తాను సభ్యుడిని కాదని ప్రభాకర్‌రావు తోసిపుచ్చినట్టు సమాచారం . తాను డిసెంబర్ 4 వ తేదీ 2023 సాయంత్రం 4 గంటల కు రాజీనామా చేశానని, అదే రోజు రాత్రి 8 గంటలకు హార్డ్ డిస్కులు ధ్వంసం అయితే తనకేం సంబంధం అని ఆయనప్రశ్నించినట్టు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ రివ్యూ కమిటీ సభ్యులను ఈ కేసులో ఎందు కు ఇన్‌వాల్వ్ చేయలేదో చెప్పాలని కూడా సిట్ అధికారులను ఆయన ప్రశ్నించి నట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన వెంటనే విదేశాలకు ఎందుకు వెళ్లా రు?, హార్డ్‌డిస్క్‌లను ఎవరు ధ్వంసం చేశారు?, మీ ఆదేశాలతోనే ప్రణీత్‌రావు హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేశారా?, స్పెషల్ ఆపరేషన్ టీంను ఎవరి ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు? అని సిట్ బృందం ప్రభాకర్‌రావుపై ప్రశ్నల వర్షం కురిపించినట్టు తెలిసింది. హార్డ్‌డిస్క్‌ల ధ్వంసం వెనుక కుట్ర స్పష్టంగా కనిపిస్తోందని, శ్రవణ్ రావు ప్రైవేట్ వ్యక్తి అతనికి ఎస్‌ఐబితో సంబంధాలేమిటి..? మీరు (ప్రభాకర్‌రావు), ప్రణీత్ రావ్, శ్రవణ్ రావు ముగ్గురూ తరచుగా ఎందుకు భేటీ అయ్యేవారు..? అని సిట్ ప్రశ్నించినప్పటికీ ప్రభాకర్‌రావు సరైన సమాధానం ఇవ్వకుండా దాటవేసే ప్రయత్నం చేసినట్టు తెలుస్తోంది.

## ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలో మావోల దుశ్చర్య

మట్టుపెట్టడానికి చేసిన పన్నాగంలో ఎఎస్‌పి ఆకాష్ రావు గిర్పుంజే మరణించారు. ఈ సంఘటనలో పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం చిక్వార్‌గూడ గనిలో పొక్లయిన్ యంత్రానికి నిప్పుపెట్టిన ఘటనపై దర్యాప్తు చేయడానికి కుంట డివిజన్ ఎఎస్‌పి ఆకాష్ రావు గిర్పుంజే, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ భానుప్రతాప్ చంద్రకర్, ఇన్‌స్పెక్టర్ సోనాల్ గ్వాలాతో కలిసి కుంటా-ఎర్రబోరు రోడ్డులోని డోండ్రాకు వాహనంలో వెళ్తున్నారు ఈ సందర్భంగా మావోయిస్టులు అమర్చిన శక్తివంతమైన ఐఇడి బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో కుంట ఎఎస్‌పి ఆకాష్ రావు గిర్పుంజే, డిఎస్‌పి, సిఐలు తీవ్రంగా గాయపడ్డారు.క్షతగాత్రులను ప్రథమ చికిత్స అనంతరం హుటాహుటిన కుంట ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఎఎస్‌పి ఆకాష్ రావు మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి కూడా విషమంగా ఉందని చెబుతున్నారు. 42 ఏళ్ల ఎఎస్‌పి ఆకాష్ రావు గిర్పుంజే రాయ్‌పూర్ జిల్లా నివాసి. 2013 బ్యాచ్ డైరెక్ట్ రిక్రూట్ డిఎస్‌పిగా పనిచేశారు. ఆయన 2024 నుండి కుంటాలో అదనపు పోలీసు సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నారు. మన్పూర్-మోహ్లా, సుక్మా వంటి నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో సేవలందించిన చత్తీస్‌గఢ్ పోలీసులలో అత్యంత ధైర్యవంతులైన యోధులలో ఆయన ఒకరు. ఆకాష్ రావు గిర్పుంజే భౌతికకాయాన్ని అంత్యక్రియల కోసం ఆయన స్వగ్రామం రాయ్‌పూర్‌కు తరలించారు. ఇదిలావుండగా, పోలీసులు, భద్రతా దళాలు మావోయిస్టులను టార్గెట్ చేస్తూ నిరంతరం పెద్ద ఎత్తున ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. తాజా సంఘటన తర్వాత ఆ ప్రాంతమంతా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆంధ్ర సరిహద్దులో బందోబస్తును పెంచారు. సీనియర్ పోలీసు అధికారులు సంఘటనా స్థలాన్ని పర్యవేక్షించారు.

## దుర్గం చెరువుపై హైడ్రా నజర్

చెరువు దిగువ భాగంలో ఆక్రమణలతోపాటు.. వరద కాలువకు ఉన్న ఆటంకాలను కూడా కమిషనర్ పరిశీలించారు. దుర్గం చెరువులో ఇనార్బిట్ మాల్ వైపు మట్టి పోయడంపై విచారించారు. అక్కడ పార్కు చేసిన వాహనాలకు సంబంధించి వాకబు చేశారు. పూర్తి వివరాలు తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. దుర్గం చెరువు వరద కాలువకు ఆటంకం లేకుండా ఎంత మొత్తం నీరు విడుదల చేసినా సాఫీగా మల్కం చెరువుకు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## జియోసైన్సెస్‌లో భవిష్యత్తు గమనానికి భారత్ బాటలు

### %సహజ వనరుల శాస్త్రీయ అన్వేషణలో భారత్

### దీర్ఘకాలిక నిబద్ధతకు ఇదో మైలురాయి

### 'నెక్స్‌ట్ జనరేషన్ జియోఫిజిక్స్ 2025' సదస్సులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్: ఖనిజాన్వేషణలో శాస్త్ర, సుస్థిరత, సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషించే కొత్త శకంలోకి భారత్ ప్రవేశిస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. జియోసైన్సెస్‌లో భవిష్యత్తు గమనానికి భారత్ బాటలు వేస్తోందని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, పట్టణీకరణ, విపత్తుల నివారణ వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి వినూత్న సాధనాలను అందించడం ద్వారా వికసిత భారత్ లక్ష్యాలను సాధించడంలో భూభౌతికశాస్త్రం పాత్ర కీలకమని ఆయన వివరించారు. హైదరాబాద్‌లోని బండ్లగూడ- నాగోల్‌లోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ (జీఎస్ ఐటీఐటీఐ)లో 'నెక్స్‌ట్ జనరేషన్ జియోఫిజిక్స్ 2025: అన్ లాక్ ఎర్త్ హిడెన్ ట్రెజర్స్' సదస్సును కిషన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ సదస్సులో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ ఐ) తన 175వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సరైన సమయంలో ఈ సదస్సును నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. సహజ వనరుల శాస్త్రీయ అన్వేషణలో భారత్ దీర్ఘకాలిక నిబద్ధతకు ఈ మైలురాయిని ఆయన ఒక నిదర్శనంగా అభివర్ణించారు. కొండచరియలు విరిగిపడడాన్ని ముందుగా సూచించే జాతీయ కేంద్రం ఏర్పాటు, విపత్తు సంసిద్ధతను మెరుగుపరచడానికి ఇటలీతో ఇటీవల అవగాహన ఒప్పందం (ఎంఓయు) సహా భారత్ సాధించిన ప్రధాన పురోగతుల్ని కిషన్ రెడ్డి వివరించారు. పర్యవేక్షణ వ్యవస్థలను విస్తరించాలని, ముందస్తు హెచ్చరికలకు సంబంధించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రపంచ విద్య, పరిశోధనల్లో పెరుగుతున్న భారత్ ప్రాబల్యాన్ని మంత్రి ప్రస్తావించారు. క్యూఎస్ వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్ 2025లో భారతీయ సంస్థల పెరుగుదల 318 శాతం ఉన్నట్టు పేర్కొన్నారు. ఐఐటీ సీట్లను రెట్టింపు చేయడం, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్)ను ఏర్పాటు చేయడం, సైన్స్ అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతకు ఉదాహరణలుగా ఆయన పేర్కొన్నారు. నిక్షిప్త ఖనిజ వనరులను అంచనా వేయడం, భూకంప సమాచారాన్ని మరింత కచ్చితత్వంతో వివరించడం సహా మెరుగైన అన్వేషణ కోసం కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కిషన్ రెడ్డి జియో సైంటిస్టులను కోరారు.

రూ.10,300 కోట్లతో చేపట్టిన ఇండియా ఏఐ మిషన్, రూ.6,000 కోట్లతో చేపట్టిన నేషనల్ క్వాంటమ్ మిషన్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాల గురించి ఆయన ప్రముఖంగా పేర్కొన్నారు. కీలక ఖనిజాల వ్యూహాత్మక ప్రాముఖ్యతను కిషన్‌రెడ్డి వివరిస్తూ కృత్రిమ మేధ ఆధారిత, శుభ్రమైన, సమర్థవంతమైన అన్వేషణ పద్ధతుల ద్వారా లిథియం, కోబాల్ట్ వంటి కీలక ఖనిజాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడాన్ని బట్టి భారత ఆర్థిక భవిష్యత్తు ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం, విద్యాసంస్థలు , పరిశ్రమల మధ్య బలమైన భాగస్వామ్యాల కోసం సహకారం, సుస్థిరతతో పాటు నూతన ఆవిష్కరణల ఆవశ్యకతను ఆయన స్పష్టం చేశారు.

## ప్రభుత్వ విద్యా పరిరక్షణకై ఉద్యమించాలి

### జస్టిస్ చంద్రకుమార్ గారు




**శేర్లింగంపల్లి. ఈరోజు తెలంగాణ. జూన్ 9** అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐ ఎఫ్ డి ఎస్) తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు మియాపూర్ ఎంఏ నగర్ ఆఫీసులో ప్రారంభమయ్యాయిఈ శిక్షణ తరగతులకు ప్రారంభ ఉపన్యాసకులుగా విచ్చేసినటువంటి లిజస్టిస్ చంద్ర కుమార్ గారు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తన రెండవసారి ప్రభుత్వ%శీ% ఏర్పడిన కాలంలోనే నరేంద్ర మోడీ విద్యారంగంలో కేంద్రీకరణ కార్పోరేటీకరణ, కషాయీకరణను వేగవంతం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి అందులో భాగంగా ఈ మధ్యకాలంలో ఎన్ టి ఏ లాంటి కేంద్రీకృత విధానాలకు ఆమోదముద్ర వేసి పేపర్ లీకేజీ కావడం, అమ్ముకోవడానికి ప్రోత్సహించడం వలన నీటి పరీక్ష రాసిన 24 లక్షలకు పైగా విద్యార్థులకు అన్యాయం చేశారు అని వారన్నారు. నేడు దేశంలో అనేక పోటీ పరీక్ష పత్రాలు లీకేజ్ అరికట్టడంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విఫలయింది. 2014 కేంద్ర బడ్జెట్లో విద్యకు 6% నిధులు కేటాయిస్తే 2024 వరకు 2.5 శాతానికి తగ్గింది పాఠ్యాంశాల నుండి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని, పిరయాడిక్ టేబుల్స్ ని తీసివేయడం, మొగలుల చరిత్రను తొలగించడం లాంటి చర్యలు శాస్త్రీయ దృక్పదాన్ని హేతుబద్ధతను తుదమోటి%శీ%చడం జరుగుతున్నది. పాఠశాల విద్య పై 5ం3ం3ం4 పద్ధతిలో వ్యవస్థీకరించి పార్టీ ప్రణాళికలను పాఠశాల విద్య వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారు. ఇటువంటి దుష్పరినామాలకు దారి తీసిన నూతన జాతీయ విద్యా విధానం మీద రాష్ట్ర ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదు. నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం ద్వారా ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి యొక్క వ్యక్తిగత వాదమైన మనువాదాన్నీ,విద్య కషాయికారణ అనే ఎజెండాలను అమలు చేసే దిశగా బలంగా పూనుకుంది కావున బిజెపి యొక్క మనువాద మత చాందస భావాలను వ్యతిరేకిస్తూ శాస్త్ర విద్యా విధానం కావాలని ప్రవేట్ యూనివర్సిటీల బిల్లులకు వ్యతిరేకంగా మరియు ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి కామన్ స్కూల్ విద్యా విధానంపై అనేక పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రజాపాలన పేరు మీద గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పాత విధానాన్ని కొనసాగిస్తుంది తన మేనిఫెస్టో లో విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధులు కేటాయిస్తానని చెప్పి 7.3% మాత్రమే కేటాయించడం సిగ్గు చేటు అన్నారు ఈ అభ్యాసన సంక్షోభం నుండి రాష్ట్రం బయటపడడానికి సరైన విధానం తీసుకురాకుండా కొత్తగా వచ్చిన ప్రభుత్వం కొన్ని ఆకస్మిక ఆలోచన అనాలోచిత చర్యలు చేపడుతుంది సుమారు 30 వేల పాఠశాలలను అభివృద్ధి చేసే బదులు బిఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాల అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం మండలానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ అనీ ,ప్రభుత్వ రంగంలో ఉన్న 17 యూనివర్సిటీలను సమగ్రంగా అభివృద్ధి చేసే బదులుగా స్కిల్ యూనివర్సిటీ అనీ,స్పోర్ట్స్ యూనివర్సిటీ అని కొన్ని పొంతనలేని చర్యలు చేపడుతుంది కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని వారు అన్నారు ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయాలనీ వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ శిక్ష తరగతులకు ప్రిన్సిపాల్ గా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున వ్యవహరించారు ఈ కార్యక్రమంలో, ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి ఏ ఐ ఫ్ డి ఎస్ జాతీయ కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు టింకటి కుమార్ హైదరాబాద్ కన్వీనర్ శ్రీకాంత్ మార్త నాగరాజ్ పోలబోయిన రాజు , సాయిరాం రెడ్డి జవాజి శ్రీజిత్ , అరుణ్ వేణు తదితరు పాల్గొన్నారు.

## తాగుబోతు శాఖ కు మంత్రి ఉంటాడు కానీ...?

### తెలంగాణలో విద్యాశాఖకు మంత్రి ఉండడు...!!



**కొల్లాపూర్ జూన్ 9 (ఈ రోజు తెలంగాణ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రం లో తాగుబోతు శాఖ కు మంత్రి ఉంటాడు కానీ.... విద్యాశాఖ కు మంత్రి ఉండడని... ఇదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పని తీరు అని బిఆర్ఎస్ వి నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు డి. శేఖర్ విమర్శించారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణ లో సోమవారం బీఆర్ ఎస్ వి పార్టీ నాయకులు డి. శేఖర్, మాసూమ్ బాబా,జయ రాం, మహమూద్, సోహెల్ శివ తదితరులు సమావేశం నిర్వహించారు. సమావేశం లో డి. శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో విద్యాశాఖ కు మంత్రిని తక్షణమే నియమించాలనీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర (కాంగ్రెస్) ప్రభుత్వం ఖాళీ గా ఉన్నటు వంటి మంత్రి పోస్టులలో కొందరిని ఆదరా బాదరా గా భర్తీ చేయడం జరిగింది కానీ, భర్తీ చేసిన మంత్రులకు విద్యాశాఖ ను కేటాయించడం గాని, విద్యాశాఖ కు మంత్రి ని నియమించడం కానీ చేయలేదని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం లో తాగుబోతు శాఖ కు మంత్రి ఉంటాడు కానీ...? దేశ భవిష్యత్తు కోసం పాటుపడే విద్యార్థులకు విద్యాశాఖ కు మంత్రి లేకపాయే.? అని ఆయన ఆందోళనలను వెలిబుచ్చుతూ తాగుబోతు శాఖ కు మంత్రిని నియమిస్తారు గాని విద్యాశాఖకు మంత్రిని నియమించక పోవడమే కాంగ్రెస్ పార్టీ పరిపాలన తీరు విధానాలనీ ఆయన విమర్శించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి తెలంగాణ రాష్ట్రం లో విద్య హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు పరచాలని, ప్రైవేటు కార్పొరేట్ కళశాలలో విచ్చలవిడిగా విద్యార్థుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలని శేఖర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థ అభివృద్ధికి విద్యార్థుల హక్కుల పరిరక్షణకు పై వాటిని అమలు చేయాల్సిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమలు చేయకపోగా విద్య వ్యవస్థను కాపాడవలసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే రాష్ట్రము లోని 12 ప్రభుత్వ ఎస్ సి గురుకుల పాఠశాల లను మూసివేయడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత పాలన అని ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం లో విద్యాశాఖ మంత్రిని వేగిరం నియమించాలని గాడి తప్పుతున్న విద్యా వ్యవస్థ ను విద్యా వ్యవస్థ లో పేరు కు పోతున్న సమస్యలను, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాశాఖ కు త్వరలో పూర్తి స్థాయిలో మంత్రి ని నియమించక పోతే భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ముఖ్యమంత్రి నివాసాన్ని, సచివాలయాన్ని ముట్టడిస్తాం అని డి. శేఖర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని హెచ్చరించారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్సై జి నరేందర్ రెడ్డి కి ఘన సన్మానం..




**గన్నేరువరం: ఈరోజు తెలంగాణ, జూన్ 9 (ముడికే రమేష్ యాదవ్):** గన్నేరువరం మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై జి నరేందర్ రెడ్డిని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాత్రికేయ మిత్రులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు బూర తిరుపతి, మాజీ కార్యవర్గ సభ్యుడు పాశం ఎల్లయ్య, పాత్రికేయులు వడ్నాల తిరుపతి, ఓరగంటి సంపత్ , జాలి నరేష్ రెడ్డి, భీమనాతి వెంకటేష్, జీల వెంకటేష్, ముడికే రమేష్, గుడాల సాయి చందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ లో చదివించి ఆర్థికంగా నష్టపోవద్దు

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### తల్లిదండ్రులకు ఎమ్మెల్యే శంకర్ విజ్ఞప్తి
### మీ డబ్బులు మీ వద్దే .. మీ పిల్లల భవిష్యత్తు మాదే
### లింగారెడ్డిగూడెం ఘనంగా బడిబాట కార్యక్రమం
### ఎమ్మెల్యే శంకర్ సమక్షంలో ప్రభుత్వ పాఠశాలలో చేరిన ఏడుగురు విద్యార్థులు




**శంషాబాద్. ఈరోజు తెలంగాణ. జూన్ 9** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉందని, ప్రైవేట్ పాఠశాలలు వద్దని ప్రైవేటులో ఫీజులు చెల్లించి తల్లిదండ్రులు అప్పుల పాలు కావద్దని ప్రైవేట్ వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రజలకు పిలుపునిచ్చారు.ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామ బడిబాట కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. బడిబాట కార్యక్రమం సందర్భంగా గ్రామానికి చెందిన ఏడుగురు విద్యార్థులు ఎమ్మెల్యే సమక్షంలో ప్రభుత్వ పాఠశాలలో చేరారు. మండల విద్యాశాఖ అధికారి మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు హాజరయ్యారు.బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యా యులతో కలిసి పాల్గొన్న ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులచే విద్యాబోధన ఉంటుందని, విశాలమైన తరగతి గదులు ఉంటాయని, ఆడుకోవడానికి మైదానాలు, తెలుగు, ఆంగ్లంలోనూ విద్యాబోధన ఉంటుందన్నారు. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుదామన్నారు. ప్రైవేట్ లో పిల్లలను అప్పులు సప్పులు చేసి చదివించొద్దని ఆర్థికంగా నష్టపోతారని ప్రభుత్వ పాఠశాలలో చదివించడం ద్వారా మీ డబ్బులు మీ వద్ద ఉంటాయని పిల్లల భవిష్యత్తు మాత్రం ప్రభుత్వం చేతిలో ఉంటుందని అన్నారు..

# న్యాయం గెలిచింది

### కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి
### కూనంనేని సాంబశివరావు"



**హైదరాబాద్. ఈరోజు తెలంగాణ జూన్ 9** తన ఎన్నిక చెల్లందంటూ వేసిన ఎన్నికల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడం పట్ల కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ప్రజాక్షేత్రంలో గెలుపొందడం ద్వారా ప్రజా విజయం సాధించామని తాజాగా అసంబంధమైన అంశాలతో వేసిన కేసును హైకోర్టు కొట్టివేయడం ద్వారా న్యాయం గెలిచిందని ఆయన వ్యాఖ్యానించారు. హైకోర్టు తీర్పుపై తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన స్పందించారు. ఈ తీర్పుతో న్యాయ వ్యవస్థ పట్ల మరింత విశ్వాసం, గౌరవం ప్రజలలో పెరిగిందని అన్నారు. లక్షలాది మంది ఓట్లు వేసి గెలిపిచినటువంటి వారి మనోభావాలకు భిన్నంగా అడ్డదారుల్లో ప్రయోజనం పొందాలనుకునేవారికి ఈ తీర్పు చక్కని గుణపాఠం అని ఆయన అన్నారు. అందుకు న్యాయవ్యవస్థకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఈ తీర్పు ద్వారా ప్రజా సేవలో ద్విగుణీ కృతమైన ఉత్సహంతో పనిచేసేందుకు మరింత స్ఫూర్తిని కలిగించిందని సాంబశివరావు తెలిపారు.

# కొల్లాపూర్ ఆర్టీసీ "బస్టాండ్లో సెల్ చార్జింగ్ చేసే సౌకర్యాలు లే"క ప్రయాణికుల ఇక్కట్లు.



కొల్లాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉమాశంకర్......



సెల్‌ఫోన్ ఛార్జింగ్ సౌకర్యం లేని కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ ....

**కొల్లాపూర్ జూన్ 9. (ఈరోజు తెలంగాణ ప్రతినిధి:యస్.పి. మల్లికార్జున సాగర్.)** కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్ లో సెల్ ఫోన్లు చార్జింగ్ చేసుకునేందుకు విద్యుత్ సౌకర్యాలు లేక వివిధ ప్రాంతాలకు వెళ్లే తాము అనేక ఇక్కట్లను ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్ లోకి వచ్చి పోయే ప్రయాణికులు తమ బాధలను ఇక్కట్లను తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం( మంత్రి జూపల్లి కృష్ణారావు (ప్రాతినిథ్యం) లో ని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సెల్ ఫోన్లు చార్జింగ్ చేసుకునేందుకు విద్యుత్ సౌకర్యము ను ఏర్పాటు చేయుటలో ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

దీనితో ఆర్టీసీ బస్టాండ్ లోకి వచ్చి వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు తాము ఎక్కవలసిన బస్సుల రాక కొరకు ఎదురుచూసే తాము తమ సెల్ ఫోన్లను చార్జింగ్ చేసుకునేందుకు కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఎలాంటి విద్యుత్ సౌకర్యం ను ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేయలేదని దీనితో తమ సెల్ ఫోన్లలో చార్జింగ్ అయిపోయి బస్సులు ఎప్పుడొస్తున్నాయో..? తెలుసుకొనుటకు అలాగే తాము ఏ బస్సులో ప్రయాణిస్తున్నామో...? తమ బంధువులకు అధికారులకు తగిన సమాచారమును తెలియజేసు కో లేక తాము అనేక ఇక్కట్లను ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వివిధ ప్రాంతాల నుండి కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్ లోకి వచ్చి పోయే ప్రయాణికులు తమ బాధలు వ్యక్తం చేస్తున్నారు . ఆర్టీసీ అధికారులు ఇప్పటికైనా కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్ లో సెల్ ఫోన్లు చార్జింగ్ చేసుకునేందుకు విద్యుత్ సౌకర్యం లేక తాము పడుతున్న ఇబ్బందులను ఇక్కట్లను గుర్తించి వెంటనే కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థమై సెల్ ఫోన్లు చార్జింగ్ పెట్టుకునేందుకు విద్యుత్ సౌకర్య ఏర్పాట్లను చేయాలని కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్ లోకి వచ్చి పోయే వేలాదిమంది ప్రయాణికులు సంబంధిత ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రయాణికులు కోరితే... ఏర్పాట్లు చేస్తాం...**

కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్ లో సెల్ ఫోన్లు చార్జింగ్ చేసుకునేందుకు విద్యుత్ సౌకర్యం లేక తాము పడుతున్న ఇబ్బందులను తెలియజేసిన ప్రయాణికుల విషయాన్ని కొల్లాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉమాశంకర్ దృష్టికి తీసుకువెళ్లగా కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్ లో సెల్ ఫోన్లు చార్జింగ్ చేసుకునేందుకు తాము ఇబ్బందులు పడుతున్నట్లు గాని సెల్‌ఫోన్ ఛార్జింగ్ చేసుకునేందుకు విద్యుత్ సౌకర్యం ను కల్పించాలని కానీ ఇన్నాళ్లు ప్రయాణికులు కోరలేదని ఆయన తెలియజేశారు. ప్రయాణికులు కోరితే, ప్రయాణికుల కోరిక మేరకు సాధ్యమైనంత తొందరలో కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం సెల్ ఫోన్లు చార్జింగ్ చేసుకునేందుకు విద్యుత్ సౌకర్యము ను కల్పించే విద్యుత్ బోర్డులను ఏర్పాటు చేస్తామని కొల్లాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉమాశంకర్ తెలియజేశారు.

# చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ..

**గన్నేరువరం: ఈరోజు తెలంగాణ, జూన్ 9** (ముడికే రమేష్ యాదవ్): గన్నేరువరం మండలం మైలారం గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం హిందూ సామ్రాట్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ విగ్రహాన్ని సామాజిక సమరత తెలంగాణ ప్రాంత సంయోజకులు అప్పాల ప్రసాద్ గ్రామ యూత్ సభ్యులు, నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ గొప్పతనాన్ని, వీరత్వాన్ని కొనియాడారు. ప్రతి ఒక్క హిందువు శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముత్యాల జగన్ రెడ్డి, ,మాజీ సర్పంచులు దుడ్డు మల్లేశం, గువ్వ వీరయ్య, జక్కనపల్లి సత్తయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గంప వెంకన్న, బిజెపి నాయకులు నలుగునూరి శంకర్, తాళ్ల పెల్లి పరుశరాములు, హిందూ సామ్రాట్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ మహేష్ అధిక సంఖ్యలో గ్రామస్తులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# స్వరాజ్యం ఎక్కడుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు

**- సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపి బినోయ్ విశ్వం**

**ఘనంగా కమ్యూనిస్టు అగ్ర నాయకులూ చంద్ర రాజేశ్వర్ రావు జయంతి ఉత్సవాలు**






**కొండాపూర్. ఈరోజు తెలంగాణ. జూన్ 9** స్వాతంత్ర్య పోరాటకాలంలో గాంధీజీ నినదించిన 'స్వరాజ్యం' అంటే ప్రజలందరికీ కూడు, గూడు, నీడ అని, 75 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం స్వరాజ్యం ఎక్కడుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారని, వారికి ఒరిగిందేమీ లేదని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపి బినోయ్ విశ్వం అన్నారు. ప్రధాని మోదీ నినదిస్తున్న 'సబ్ కా సాత్ సబ్ కా వికాస్' పూర్తిగా అబద్ధమని, పేదలు, కార్మికులు, ఉద్యోగులు, రైతులు ఎవరితోనూ ప్రధాని గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ లేరని, వారు బడా పెట్టుబడిదారులతో, కార్పోరేట్ సంస్థలు, వ్యక్తులతో అంటకాగుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం దేశంలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమస్యలు, చోటుచేసుకుంటున్న పరిణామాలపై వామపక్షాలు సైద్ధాంతిక ఆలోచన, శిక్షణ, కార్యాచరణతో మరింత క్రియాశీలకంగా ముందుకు సాగాలని ఆయన అన్నారు. సిపిఐ అగ్ర నాయకులు చంద్ర రాజేశ్వరరావు 111వ జయంతి కార్యక్రమం హైదరాబాద్, కొండాపూర్ సిఆర్ ఫౌండేషన్ లో సోమవారం జరిగింది. సి ఆర్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె.నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిధిగా బినయ్ విశ్వం తోపాటు ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ డి.నరసింహా రెడ్డి, సి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు జల్లి విల్సన్, ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ పల్లా వెంకట రెడ్డి, కార్యదర్శులు చెన్నమనేని వెంకటేశ్వర రావు, పి.జె.చంద్రశేఖర రావు, సి ఆర్ పోలిక్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కె.రజని, నీలం రాజశేఖర రెడ్డి పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ టి.సురేష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ నాయకులు డాక్టర్ బి.వి.విజయలక్ష్మి, పి.ప్రేమ్ పావని, ఫౌండేషన్ కోశాధికారి వి. చెన్నకేశవ రావు తదితరులు పాల్గొన్నారు.

బినోయ్ విశ్వం ప్రసంగిస్తూ దేశంలో ప్రస్తుత పరిస్థితులు, రానున్న జాతీయ, అంతర్జాతీయ మార్పులు, కూర్పులను వామపక్షాలు నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికా ఎన్నికల్లో ట్రంప్ గెలిచిన తర్వాత పరిణామాలను పరిశీలిస్తున్నామన్నారు. మార్కెటింగ్ ఎకనామీ పేరుతో 'ట్రికిల్ డౌన్'ను సొంతంగా సృష్టించి దేశ ఆదాయం కొద్ది కొద్దిగా కిందకు అందుతుందని, ధనికులు, భూస్వాములు, కాంట్రాక్టర్లు మధ్య తరగతి ఉద్యోగులందరికీ సంపద పంపిణీ జరిగి అందరూ సంతోషంగా ఉంటారని చెబుతున్నారని, కానీ ఆచరణలో అత్యంత సంపన్న వర్గాలు కార్పొరేట్లు, ధనికులకు లాభాలు వస్తున్నాయని, పేదలకు ఏదీ దొరకడం లేదన్నారు. దేశంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక సవాళ్లు ఉన్నాయని, ఫాసిజం ఎత్తుగడలో భాగంగా మతోన్మాదం పేరుతో ప్రజలను చీల్చి రెండు వర్గాలనూ దోచుకునే ఎత్తుగడ కొనసాగుతోందని విమర్శించారు. రాజ్యాగాన్ని అపహాస్యం చేస్తున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థను, లౌకిక విధానాలన్నింటినీ నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనిషికి, మానవత్వానికి, సమానత్వానికి, ప్రజాస్వామ్యానికి విలువను ఇచ్చే వామపక్షాలు ఒక వైపు ఉంటే, మరోవైపు ప్రజాస్వామ్యాన్ని , మతాన్ని దు ర్వినియోగం చేసి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు ఫాసిస్టు శక్తులు ఉన్నాయని, ఈ రెండింటికి మధ్య సామరస్యం, ఏకీభావం కుదరడం అసాధ్యమని గుర్తుంచుకోవాలని చెప్పారు. 1980 సంవత్సరంలో మొట్టమొదటిసారి, సిపిఐ, సిపిఐ(ఎం) రెండు పార్టీలు కలిసి కేరళలో ఉమ్మడిగా పోరాటానికి సిద్ధపడ్డాయని, సిఆర్, నంబూద్రిపాద్ చేసే ఉపన్యాసాలు వినేందుకు కేరళ రాష్ట్ర ప్రజలు తండోపతండాలుగా వచ్చారని ఆయన గుర్తుచేశారు. కమ్యూనిస్టుల ఐక్యత, భవిష్యత్ వారు నూతన దిశను, దశను సూచించారన్నారు. 1969 నుంచి 1979 వరకు కాంగ్రెస్ పార్టీతో సిపిఐ కలిసి పనిచేసిందని, ఆ తర్వాత 1979లో వామపక్షాల ఐక్యతను దృష్టిలో పెట్టుకుని సిపిఐ, సిపిఐ(ఎం) కలిసి దేశ, రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయాలనే సకల్పంతో చంద్ర రాజేశ్వర్ స్ఫూర్తితో ముందుకెళ్లామని ఆయన వివరించారు. చంద్ర రాజేశ్వర్ ప్రసంగాలు, సైద్ధాంతిక కృషి నేటి తరం కమ్యూనిస్టులకు ఎంతో ఉపయోగపడుతాయని, సిద్ధాంతాన్ని పునర్ నిర్వచించుకోవడం ద్వారా దీనిని నమ్మి, అర్థం చేసుకుని ప్రజల వద్దకు తీసకెళ్లి, ప్రజలతో కార్యాచరణకు పూనుకోవాలని, వామపక్షాలన్ని కలిసి ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ బృహోత్తర కర్తవ్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చంద్ర రాజేశ్వరరావు ఉపన్యాసాలు, ఆదర్శాలు, ఆశయాలు మార్గదర్శకాలుగా దోహదపడతాయన్నారు.

ప్రతి దేశంలో అందరిపై సుంకాల పేరుతో ట్రంప్ చేస్తున్న దాడిని ప్రపంచం తిరస్కరిస్తుందని, ఆ విధానాన్ని తిరస్కరించనిది కేవలం భారతదేశం మాత్రమేనని, తద్వారా భారతదేశ గౌరవాన్ని ప్రదాని మోదీ అమెరికాకు తాకట్టు పెట్టారని, 56 ఇంచుల ఛాతిని చూపే ప్రధాని మోదీ అనుసరించిన ఈ వైఖరి పట్ల దేశ ప్రజలు తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. అమెరికాలో ఉండే మతోన్మాద శక్తులు, రిపబ్లికన్ పార్టీకి నాయకత్వం వహిస్తున్న వ్యక్తి రాయజకీయ నాయకునిగా ఎదగడం ద్వారా రాజకీయాలు, కార్పొరేట్ శక్తులు రాజ్యమేలుతున్నాయి. ప్రపంచ రాజకీయాలు ఆర్థిక వ్యవస్థను కుదేలు చేస్తున్నాయని అన్నారు. వలసలు, అక్రమ కార్మికుల పేరుతో అమెరికా ఎంటున్న భారతీయులను నేరస్తుల మాదిరిగా మిలిటరీ విమానాల్లో కుక్కి, కాళ్లకు బేడీలు వేసి 48 గంటలు ప్రయాణం చేయించి ఇక్కడ వదిలిపెట్టినా 56 ఇంచుల చాతి కలిగిన ప్రధాని మోదీ ఒక బానిస మాదిరిగా నోరు విప్పకపోవడం అన్యాయమన్నారు.

ఆర్థికవేత్త ప్రొఫెసర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో పేదరికం తగ్గిందని ప్రపంచబ్యాంకు పేర్కొనడం సరైంది కాదని, ప్రజల కొనుగోలు శక్తి ఆధారంగా పేదరికాన్ని అంచనా వేయడం తగదన్నారు. దేశంలో ఇంకా ప్రజలు నిరుద్యోగం, విద్య, ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఒక వే ప్రపంచ బ్యాంకు పేర్కొన్నట్లు దేశంలో పేదరికం తగ్గితే ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు ఎందుకు లభించడంలేదని ప్రశ్నించారు. భారతదేశం జిడిపి వృద్ధిలో జపాన్ దాటిపోయామని చెబుతున్న ప్రధాని మరి తలసరి ఆదాయంలో ప్రపంచంలో భారత్ 136వ స్థానంలో ఎందుకు ఉందని ఆయన నిలదీశారు. దేశంలో నిరుద్యోగం ఇంకా 6 శాతం నిరుద్యోగం ఉందని, అందులోనూ నిరుగ్యో యువత అధికంగా ఉందన్నారు. 'ట్రికిల్ డౌన్' సూత్రం ప్రకారం దేశ ఉత్పత్తి, ఆదాయంలో సమాజంలోని కిందిస్థాయి వర్గాలకు రావాల్సిన వాటా రావడంలేదని, పైగా క్రమంగా పైస్థాయి వర్గాలకు లబ్ధి పెరుగుతున్నదని, కింది స్థాయి వారికి లబ్ధి తగ్గుతున్నదని, ఇది దేశ సంక్షేమానికి, పురోగతికి మంచిదికాదన్నారు. దేశంలో పది శాతం ఉన్న సంపన్న వర్గాలకు ఒక రూపాయి ఆదాయంలో 64 పైసలు చేరుతుండడం, 90 శాతం ఉన్న ప్రజలకు 36 పైసలు చేరుతుండడం ఇందుకు నిదర్శనమన్నారు. తొలుత సిఆర్ ఫౌండేసన్ ప్రాంగణంలో ఉన్న సిఆర్, తెలంగాణ సాయుధపోరాట యోధులు రావి నారాయణ రెడ్డి విగ్రహాలకు బినోయ్ విశ్వం పూలమాలు వేసి నివాళులు అర్పించారు.

# అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలి ముప్పళ్ళ నాగేశ్వరరావు



**హైదరాబాద్. ఈరోజు తెలంగాణ. జూన్ 9** తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జూన్ 8 2025 న సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుం భవన్లో గుడిమెట్ల రజిత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముప్పాళ్ళ నాగేశ్వరరావు గారు,(ఆంధ్రప్రదేశ్ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం గౌరవ అధ్యక్షులు) మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ 1995లో ప్రారంభించబడిందని , తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ,కర్ణాటక,ఒరిస్సా రాష్ట్రాలలో దాదాపు 7వేల600 కోట్ల రూపాయల వరకు డిపాజిట్లను పేద మధ్యతరగతి కుటుంబాల నుండి చేయించారని తిరిగి డిపాజిట్ దారులకు డబ్బు ఇవ్వాల్సి వచ్చేసరికి అగ్రిగోల్డ్ మేనేజ్మెంట్ చేతులు ఎత్తివేసిందన్నారు. తెలంగాణలో దాదాపు మూడు లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు ఉన్నారు. అగ్రిగోల్డ్ యాజమాన్యం మాయలో పడి డబ్బును డిపాజిట్ చేసిన వారు కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారని వారి బాధలను వర్ణించలేమన్నారు. ఆంధ్రప్రదేశ్లో అగ్రిగోల్డ్ బాధితుల ఉద్యమము పోరాటము తీవ్రతరం చేయడం ద్వారా గత ప్రభుత్వం 906 కోట్ల రూపాయలను బాధితులకు 20 వేల రూపాయల వరకు డిపాజిట్ చేసిన వారికి ఇవ్వటం జరిగిందన్నారు. ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇప్పించడం జరిగిందన్నారు. తెలంగాణతో సహా ఇతర రాష్ట్రాలలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయ పైసా కూడా దక్కలేదని చెప్పారు. తెలంగాణలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరగాలంటే పోరాటాలకు సిద్ధం కమ్మని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నూతన పథకాలను ఏర్పాటు చేసి ముందుకు దూసుకు వెళ్తున్న యువ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారంలో నికరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తమ బాధలను వివరిస్తూ ప్రతి ఒక్క అగ్రిగోల్డ్ బాధితుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి పోస్టు కార్డు ద్వారా ఉత్తరాలు రాయాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ అగ్రిగోల్డ్ బాధిత సంఘం ఉపప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గారు వేల సంఖ్యలో అగ్రిగోల్డ్ బాధితులను ఎట్లా సమీకృతులను చేసింది వారిని పోరాటానికి మళ్ళించిన పూర్తి వివరాలు వివరించారు. పశ్య పద్మ మాట్లాడుతూ 1956 కంపెనీ యాక్ట్ కింద రిజిస్టర్ అయిన అగ్రిగోల్డ్ సంస్థ పేద మధ్యతరగతి ప్రజలను దారుణంగా మోసం చేస్తే కఠినమైన చర్యలు తీసుకోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి బాధితులను ఆదుకోవాలి. పదుల సంవత్సరాలు గడిచినా బాధితుల కడగండ్లకు మోక్షం లేదని తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి అధికారులతో కమిటీని ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆత్మహత్య చేసుకున్న అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కోరారు.తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వి రావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల హక్కుల రక్షణ కోసం స్పెషల్ కోర్టును ఏలూరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లుగా తెలంగాణలో కూడా స్పెషల్ కోర్టును ఏర్పాటు చేయాలని కోరారు. రజిత గారు మాట్లాడుతూ ఉమ్మడి పది జిల్లాల్లో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశాలను నిర్వహించి జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకోవటానికి అందరము సిద్ధం కావాలని భవిష్యత్తులో రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేసుకొని భవిష్యత్తు కార్యచరణను రూపొందించుకోవాలని అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ మనవి చేశారు. కూనంనేనీ సాంబశివరావు గారిని రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా పశ్య పద్మ అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా గుడిమెట్ల రజిత, వజ్రాల అరుణ ప్రధాన కార్యదర్శిగా కల్లూరి జివి రావు ఉప ప్రధాన కార్యదర్శిగా ఎం శ్రీనివాసులు ట్రెజరర్ గా నవీన్ లను సమావేశం ఎన్నుకోవడం జరిగింది. అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి మెమోరాండం ఇవ్వాలని సమావేశం నిర్ణయించింది.

# శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

**నగర మేయర్ గద్వాల విజయలక్ష్మికి వినతి పత్రం.**

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్.**



**హైదరాబాద్ జూన్ 9 ఈరోజు తెలంగాణ** శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి దృష్టికి తీసుకువస్తానని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు, కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ హామీ ఇచ్చారు, కాంగ్రెస్ పార్టీకి జిహెచ్ఎంసి అభివృద్ధి పై స్పష్టమైన అవగాహన ఉందని శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి పై పక్కా ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని డివిజన్ల పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తిచేసే విధంగా కృషి చేస్తామని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు, సోమవారం నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిని కలిసి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు. మాదాపూర్. ఆఫీస్ పెట్. కొండాపూర్. డివిజన్ పరిధిలోని స్మశాన వాటిక అభివృద్ధి పనులు మంజీరా పైప్ లైన్ రోడ్డు నల్లగండ్ల చెరువు అభివృద్ధి నాలా పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు. పొన్నం ప్రభాకర్. సంయుక్త ఆధ్వర్యంలో నగర మేయర్ గద్వాల జయలక్ష్మి నేతృత్వంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు నగర అభివృద్ధికి నిరంతరం చర్చిస్తూ హైదరాబాద్ నల్లదిక్కుల చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నిరంతరం జోన్ పరిధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు, నిత్యం రద్దీగా ఉండే మంజీరా రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్టాండింగ్ కమిటీలు చర్చించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు, ఈ సమావేశంలో వివిధ నియోజకవర్గాల కార్పొరేటర్లు. అధికారులు పాల్గొన్నారు



సిపిఐ పార్టీ కేరళ రాష్ట్ర కార్యదర్శి Ex MP బినయ్ విశ్వం ని శంషాబాద్ ఎయిర్పోర్టులో రిసీవ్ చేసుకుని పుష్పగుచ్ఛం ఇచ్చిన సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగన్న గారు జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ గారు కౌన్సిల్ సభ్యులు చందు యాదవ్

## అంతరాలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహా




**కొల్లాపూర్. కోడేరు మండల్. ఈరోజు తెలంగాణ. జూన్ 9** సమాజంలో చలామణి అవుతున్న కులం మతం ప్రాంతం డబ్బు హోదా అనే అంతరాలు లేని సమాజ నిర్మాణమే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ లక్ష్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ తెలియజేశారు నేడిక్కడ కోడేరు మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ మండల ఐదవ మహాసభలను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ఎండి ఫయాజ్ గారితో కలిసి నేడు ఆయన ఇక్కడ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు డబ్బు పలుకుబడి కులం మతం ప్రాంతం హోదా అనేటువంటి అంతరాలు పెరిగిపోతున్నాయని ఇవి మానవుని హీనవునిగా మార్చేస్తున్నాయని ఈ భూమిలో ఉన్న అతి ముఖ్య జీవులు ఒకటైన మనిషి ఈ అంతరాల మాయలో పడి తన ప్రత్యేకతను తను కోల్పోతున్నాడని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు అలాంటి వర్గ రహిత సమాజ స్థాపన కమ్యూనిస్టు పార్టీ సిపిఐ లక్ష్యమని వారు వారు తెలియజేశారు దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ అంతరాలు మరీ పెరిగాయని కులం మతం పేరుతో రాజకీయ హింస పెరిగిందని దళిత మైనార్టీ గిరిజనుల పైన దాడులు గతంతో పోల్చుకుంటే 100 రెట్లు పెరిగాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇటీవలే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మోహిన్పూర్ అనే దళితవాడలకు సందర్శించిన సందర్భంగా అక్కడున్న దళితుల జాతి వ్యక్తులకు సబ్బులు షాంపూలు పంపి ముఖ్యమంత్రితో కలవాలంటే వీటితో స్నానం చేసి రావాలని వారు హుకుం జారీ చేయడం అధికారుల ద్వారా పంపిణీ చేయడం అనేది ఇది ఏ రకమైన జాతి అహంకారానికి దారితీస్తుందో చెప్పడానికి ఏదో పెద్ద నిదర్శనం అన్నారు నిజానికి మోడీ కేంద్ర ప్రభుత్వానికి చిత్తశు ద్ధి ఉంటే ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న యోగి ప్రభుత్వం సీఎం యోగి పైన ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టి దళితులను ఎంత అవమానించిన వారిని శిక్షించి యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి పదవి నుంచి భర్తరాఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు ఇలాంటి సంఘటనలు దేశవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలు అంత ముందు ఇస్తామని కొంతమంది ప్రకటనలు చేస్తున్నారు అధికారం నెత్తికెక్కి వందల సంవత్సరాలుగా పీడిత తాడిత ప్రజల పక్షాన పోరాడే సిద్ధాంతాలను ఆలోచనలను నామరూపాలు లేకుండా చేస్తావని అహంకారం నేటి పాలకుల్లో కనిపిస్తుందని కమ్యూనిసాన్ని అంతం చేయడం కాదని వారు ప్రకటించారు కమ్యూనిస్టు పార్టీ ఈ భూమి మీద దోపిడీ ఉన్నంతవరకు మనిషి ఉన్నంత వరకు శాశ్వతంగా ఉంటుందని కమ్యూనిస్టులు ఏనాడు ఓట్లు సీట్లు అధికారం కోసం పాటుపడలేదని వారు గుర్తు చేశారు కొల్లాపూర్ నియోజక వర్గంలో కోడేరు మండల ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే క్రమంలో ప్రభుత్వాలన్నీ కూడా చారిత్రక తప్పిదళం చేస్తున్నాయని ఈ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున తమ హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించి తమ ప్రాంతా అభివృద్ధినీ సాధించాలని వారు పిలుపునిచ్చారు అలాంటి పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎప్పుడు అన్నదండగా ఉంటుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టడంలో సిపిఐ అగ్ర భాగాన నిలుస్తుందని వారు తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లలో జాప్యం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ఆడవాళ్లకు ఇస్తామన్న సౌకర్యాలు అన్ని 2500 చొప్పున ఇస్తామన్న ఆ నగదు మొత్తాన్ని తక్షణమే ఇవ్వాలని ఇతర ఆరోగ్యారెంటీలను 100% అమలు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని వారు తెలియజేశారు కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ని కోడేరు మండల ప్రాంతంలో ప్రజలందరూ ఆదరించి పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఆర్ ఇందిర సీపీఐ మండల కార్యదర్శి టీ కిరణ్ కుమార్ కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ ఏఐవైఎఫ్ నాయకులు శివకుమార్ సీపీఐ మండల నాయకులు నాయకులు పసుపుల గాలన్న పక్కిరా రవి రత్నమ్మ తదితరులు పాల్గొనగా పసుపుల గాలిన ఈ మహాసభలకు అధ్యక్షత వహించారు

## మానేరు నదిపై వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి....

**బ్రిడ్జ్ జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్.**

**మైసమ్మ గుట్ట వద్ద వంటా వార్పు....**






**గన్నేరువరం: ఈరోజు తెలంగాణ, జూన్ 8 (ముడికే రమేష్ యాదవ్):** మానేరు నదిపై మైలారం మైసమ్మ గుట్ట వద్ద నుండి బ్రిడ్జి నిర్మాణం చేపట్టి జిల్లా కేంద్రాన్ని దగ్గరగా చేయాలని కోరుతూ బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చి అక్కడ భోజనాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కేంద్రం కంటికి దగ్గరగా కాలుకు దూరంగా మారిందని, బ్రిడ్జి నిర్మాణం చేపడితే విద్యార్థులకు, ఉద్యోగస్తులకు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి , మూడు మండలాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు.ఎవరు అడగకపోయినా తీగల బ్రిడ్జి కేవలం నాయకుల కమిషన్ల కోసం ఏర్పాటు చేశారని దానివల్ల ప్రజలకు ఏమీ ఉపయోగం లేదన్నారు. ఎన్నికల సమయంలో వాగ్దానాలు ఇచ్చిన నాయకులంతా బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

మంగళవారం 10 జూన్ 2025

## ఎడిటోరియల్

# దక్షిణాదిన భాషా వివాదం, బిజెపి పాచిక

కమల్‌హాసన్, మణిరత్నం కాంబినేషన్లో దశాబ్దాల తర్వాత వచ్చిన సినిమా 'థగ్ లైఫ్' సరిగ్గా ఆడకపోయినా ఆ నేపథ్యంలో అనుకోకుండా వచ్చిన ఒక వివాదాన్ని మాత్రం బిజెపి బాగా పెద్దది చేస్తున్నది. కర్ణాటక తప్ప మిగిలిన దక్షిణాది రాష్ట్రాల్లో తనకంటూ పెద్ద పునాది లేని బిజెపి ఆ ఒక్కచోట మళ్లీ పుంజుకోవడానికి ఈ వివాదాన్ని సాధనంగా చూస్తున్నదా అని సందేహం కలుగుతుంది. అదే సమయంలో%%తమిళ, కన్నడ భాషల అనుబంధం గురించి కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యల నిజానిజాలు కూడా ప్రజలు ఆలోచిస్తున్నారు. ఆ అంశంలో మరింత స్పష్టత కోసం ప్రయత్నించవచ్చు. విమర్శించుకోవచ్చు. అంతేకానీ ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య విభేదాలు, వివాదాలు పెంచాలని చూడటం మటుకు వాంఛనీయం కాదు. నటుడు ప్రకాష్‌రాజ్ లాగే కమల్‌హాసన్ కూడా- ప్రధానంగా తమిళనాడులో బిజెపి కూటమికి, దాని మత రాజకీయాలకు వ్యతిరేకంగా నిలబడుతున్న వ్యక్తి. మొదటి లోక్‌సభ ఎన్నికల్లో డిఎంకె కూటమిని బలపరిచి తన మక్కల్ నీది మయ్యం పార్టీని పోటీకి దూరంగా ఉంచారు. ప్రస్తుతం ఆయన తమిళనాడు ఇండియా వేదిక రాజ్యసభకు పంపిస్తున్నది. ఆయన మాటలపై మంట పెట్టడంలో బిజెపికి ఆ కడుపు మంట కూడా ఉంటుందనేది స్పష్టం. ప్రకాష్‌రాజ్ విషయంలోనైతే ఎప్పటికప్పుడు దాడి చూస్తూనే ఉంటాం. ఇంటింటికి సింధూరం తీసుకువెళ్తామని ఈ మధ్య మోడీ చేసిన వ్యాఖ్యపై ఆయన స్పందిస్తూ 'ఈ వృద్ధుడు కుంకుమ తీసుకుపోతే ఎవరు తీసుకుంటారని' ప్రశ్నించారు. భాషా పరంగా గాని, సంప్రదాయ కోణంలో కానీ ఈ మాటల్లో పెద్ద తప్పేమీ లేదు. అయినా అదేదో భారతీయ మహిళలను కించపరిచినట్టుగా రభస చేయడానికి విఫల యత్నం చేసింది.ప్రేమ పూర్వకంగానే%తన సినిమా ప్రమోషన్‌లో భాగంగా మీడియా షో నిర్వహించిన కమల్‌హాసన్ వాస్తవానికి బహు భాషా నటుడు. దక్షిణాదిన అన్ని భాషల్లోనూ ఆయన చిత్రాలు విజయవంతం కావడమే కాదు, 50 ఏళ్ల కిందటే హిందీలోనూ సత్తా చూపిన ప్రతిభావంతుడు. ఆ మాటకొస్తే ఆయన సమకాలికుడైన రజనీకాంత్ అసలు కన్నడ సీమ నుంచే వచ్చినవారు. కన్నడం, తమిళం ఒకటేనంటూ అనుబంధం చాటడానికి కమల్‌హాసన్ ఉత్సాహంలో తమిళం నుంచి కన్నడం పుట్టిందని భాషావేత్తలు చెప్పారని అన్నారు. ఆయన ఈ మాటలు అన్నప్పుడు పక్కన ప్రఖ్యాత కన్నడ హీరో రాజ్‌కుమార్ పుత్రుడైన శివరాజ్ కుమార్ కూడా ఉన్నారని గుర్తుంచుకోవాలి. కావేరి జలాలతో సహా రెండు రాష్ట్రాల మధ్య కొన్ని సమస్యలు ఉన్న మాట నిజమైనా అనుబంధం కూడా చాలా ఎక్కువ. తాను ఆ స్నేహభావాన్ని చాటడానికే మాట్లాడానని కమల్ పదే పదే వివరించారు. అయినా ఆయన కన్నడాన్ని అవమానించారని, క్షమాపణలు చెప్తే తప్ప సినిమా విడుదల కానీయబోమని ఈ వర్గాలు రభస సృష్టించాయి. ప్రధాన ప్రతిపక్షమైన బిజెపి ఈ వైఖరి తీసుకున్నప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా కొంతవరకూ అదే తరహాలో మాట్లాడారు. వీటన్నిటి తర్వాత%% కమల్‌హాసన్ ఆ మాటలు వెనక్కు తీసుకుంటేనే ఆయన సినిమా కన్నడ వెర్షన్ విడుదలకు ఒప్పుకుంటామని కర్ణాటక ఫిలిం ఛాంబర్ షరతు పెట్టింది. తాను ప్రేమతో ఆ మాట అన్నాను తప్ప మరో విధంగా కాదని, ప్రేమ క్షమాపణలు చెప్పదని కమల్ స్పష్టీకరించారు. ఆశ్చర్యం ఏమంటే కర్ణాటక హైకోర్టు కూడా దీనిపై అవసరాన్ని మించి స్పందించడమే కాక క్షమాపణలు చెప్పి తీరాలని సూచించింది. మీరు ఏమైనా చరిత్రకారులా భాషానిపుణులా అని ఆగ్రహం వ్యక్తం చేసింది. సంస్కృతి, మతం పేరుతో కీలక పదవుల్లో ఉన్న నాయకులు రకరకాలుగా మాట్లాడినప్పుడు మిన్నకుండిపోయిన ఉన్నత న్యాయస్థానాలు సమస్య లేని చోట వివాదం పెంచే వ్యాఖ్యలు చేయడం ఇక్కడ గమనించవచ్చు. అయితే ఆయన తన చిత్రాన్ని కన్నడలో విడుదల చేయరాదని క్షమాపణల ప్రసక్తి లేదని ప్రకటించారు. అదే సమయంలో తన స్నేహపూర్వక వ్యాఖ్యలను వివరిస్తూ చాంబర్‌కు లేఖ కూడా రాశారు. ఈ లోగా ఇతర రాష్ట్రాలలో ఆ చిత్రం విడుదల, విఫలం కూడా సంభవించాయి.ఇంతకూ మనం ఆ వ్యాఖ్యలను ఎలా చూడాలి? దక్షిణాది భాషలైన తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, తుళు ఒకే కుదురు నుంచి వచ్చాయని భాషావేత్తలు మొదటి నుంచీ భావిస్తున్నారు. అదే ఆది ద్రావిడ భాష. ఈ క్రమంలో ముందు తమిళ భాష విడిపోయిందని ఒక బలమైన అభిప్రాయం ఉంది. తమిళ భాషా సాహిత్య ఆధారాలు మిగిలిన వాటికంటే ప్రాచీన కాలం నుంచి లభ్యం కావడం ఇందుకు ప్రధాన కారణం. క్రీస్తుపూర్వం సంగం సాహిత్యం అనేది తమిళంలో తొలి వారసత్వంగా పరిగణిస్తారు. ఇందులో బౌద్ధ, జైన కథలు కూడా అనేకం ఉంటాయి. కన్నడంలో 8వ శతాబ్ది నుంచి సాహిత్యం లభిస్తున్నది. తెలుగుకు వస్తే 11వ శతాబ్ది నాటి నన్నయ్య భారతాన్ని ఆదికావ్యమంటూ ఇటీవల వరకు గొప్పగా చెప్పేవారు. 1000 ఏళ్ల తెలుగు సాహిత్యం అన్న మాట అలా పుట్టిందే. ఈ మూడు భాషలు ఒకదాని నుంచి ఒకటి వచ్చాయని చెప్పడానికి ఆధారాలు లేకపోయినా అన్ని ఒకే కుదురు అన్నది మాత్రం దాదాపు కచ్చితంగా ఒప్పుకున్నదే. భారతదేశంలోనే ప్రఖ్యాతిగాంచిన భాషావేత్త డాక్టర్ భద్రిరాజు కృష్ణమూర్తి దగ్గర నుంచి పాశ్చాత్య పరిశోధకుల వరకు ఈ అంశాన్ని ధ్రువీకరించారు. బహుశా కమల్ ఉద్దేశం కూడా ఇదే అయి ఉండవచ్చు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల దోపిడీ



విద్యుత్ నేడు నిత్యవసరంగా, అత్యవసరంగా మారిపోయింది. అందుకే ప్రతి రోజు, ప్రతి గంట, ప్రతి మనిషిని, ప్రతి పనిలోనూ దోపిడీ చేయడానికి వీలుండే విద్యుత్‌పై పాలకులు, కార్పొరేట్ల చూపు పడింది. అందులో భాగంగానే ప్రభుత్వ అండతో అదానీ సంస్థ సిబ్బంది మీ ఇంటికి విద్యుత్ స్మార్ట్ మీటర్ బిగించడానికి వస్తున్నారు. తస్మాత్ జాగ్రత్త! బాగున్న డిజిటల్ మీటర్లను తొలగించి ప్రజల కళ్ళుగప్పి స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. ముందు ప్రభుత్వ కార్యాలయాలకు, ఆ తదుపరి షాపులు, పరిశ్రమలు, సంస్థలకు బిగించారు. ఇప్పుడు నివాస గృహాలకు పెడుతున్నారు. వినియోగదారుల ముందస్తు అనుమతి లేకుండా, మోసపూరిత మాటలతో, బెదిరింపులతో మీటర్లు బిగిస్తున్నారు. ఆదానీ కంపెనీకి మీటర్ల ఏర్పాటు, పదేళ్ల పాటు నిర్వహణ డి.బి.ఎఫ్.ఒ.ఒ.టి (డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఓన్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) పద్ధతిలో కాంట్రాక్టును కట్టబెట్టారు. తొలి దశలో 41 లక్షల కనెక్షన్లకు మీటర్లు పెడుతున్నారు. దశలవారీగా రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు మీటర్లు బిగిస్తారు. ఇది మీటర్ మార్పు మాత్రమే కాదు. విధానం మార్చే కుట్ర ఇందులో ఇమిడి ఉంది. విద్యుత్ రంగాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రైవేటీకరణకు ఇది ఒక మెట్టు. దీని పేరే ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్. సెల్‌ఫోన్ తరహాలో ముందుగానే డబ్బు చెల్లించి చార్జింగ్ చేయించుకోవాలి. అప్పుడే కరెంటు వస్తుంది. ముందు రూ.500 తగ్గకుండా బ్యాలెన్స్ వేయించుకోవాలి. బ్యాలెన్స్ అయిపోగానే మళ్ళీ డబ్బు చెల్లించి రీచార్జి చేయించుకోవాలి. లేనియెడల కరెంటు నిలిచిపోతుంది. చీకటే గతి. ప్రస్తుతం నెల తర్వాత రీడింగ్ తీస్తారు. బిల్లు ఇస్తారు. 15 లేదా నెల రోజుల లోపు బిల్లు కట్టవచ్చు. ఇప్పుడు ముందే బిల్లు కట్టాలి. పెట్టుబడి పెట్టాలి. అందరికీ ఇది భారమే. ఇక ఇంటికి వచ్చి రీడింగ్ తీయరు. బిల్లు ఇవ్వరు. కంపెనీవారే ఆన్‌లైన్‌లో బిల్లు పంపుతారు. తప్పులు వచ్చినా సమాధానం చెప్పే నాథుడు ఉండరు. జవాబుదారీతనం ఉండదు. ఎప్పుడు, ఎంత రేటు వసూలు చేస్తారో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ ప్రీపెయిడ్ పద్ధతితో దేశంలో రూ.23 లక్షల కోట్ల ముందుగానే జనం నుండి బడా కంపెనీలు వసూలు చేస్తాయని ఒక అంచనా.
ఈ మీటర్ ద్వారా గంట, గంటకు రీడింగ్ తీయవచ్చు. ఈ టెక్నాలజీని మన జేబులు ఖాళీ చేయటానికి వినియోగిస్తారు. ఏనాడూ మనం చూడని విధంగా.. పగలు ఒక రేటు, రాత్రి ఒక రేటు, వేసవి కాలం ఒక రేటు, చలికాలం మరొక రేటు వసూలు చేయటం దుర్మార్గం కాదా? "టైం ఆఫ్ ది డే" విధానం పేరుతో ఒక రోజుని 4 భాగాలుగా విడగొడతారు. ప్రతి సమయానికి ఒక రేటు నిర్ణయిస్తారు. సాయంత్రం 6 గంటల నుండి 10 గంటల మధ్య ఎక్కువ కరెంటు వినియోగిస్తారు కాబట్టి, ఆ సమయంలో మరింత ఎక్కువ చార్జీలు గుంజుతారు. వేసవి కాలంలో అందరూ ఎక్కువ కరెంటు వినియోగించక తప్పదు. అందుకే ఆ సమయంలో అడ్డగోలుగా రేట్లు వసూలు చేస్తారు. ప్రతిరోజు మన బ్యాలెన్స్‌లో వారు నిర్ణయించిన రేటు ప్రకారం డబ్బు కట్ అయిపోతూ ఉంటుంది.సింగిల్ ఫేజ్ మీటర్‌కు రూ.8,927 త్రీ ఫేజ్ మీటర్‌కు రూ.17,286 అదానీ కంపెనీకి జనం చెల్లించాలి. జిల్లాలను బట్టి రేట్లు తేడాలు ఉంటాయి. మళ్లీ నిర్వహణ ఖర్చులు, అదనపు పరికరాల ఖర్చులు కూడా కలపవచ్చు. ప్రజల కళ్ళు కప్పి 93 నెలలలో వాయిదాల పద్ధతిలో నుండి వసూలు చేస్తారు. రాష్ట్రంలోని రెండు కోట్ల మీటర్లకు దాదాపు రూ.25 వేల కోట్ల భారం జనం నెత్తిన పడుతుంది. బాగున్న పాత మీటర్లు వృధాగా పడేస్తారు. మీటర్లు తయారు చేసేది, బిగించేది, నిర్వహించేది సర్వం అదానీ కంపెనీదే. వారిని బాగు చేయటానికి మన ఇళ్లల్లో మీటర్లు పెట్టడానికి అంగీకరించాలా?ఈ స్మార్ట్ మీటర్లు ఎ.ఎం.ఐ (అడ్వాన్స్‌డ్ మీటర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్), ఎ.ఎం.ఆర్ (ఆటోమేటిక్ మీటర్ రీడింగ్) టెక్నాలజీ తో ఉంటాయి. మన ఇంటిలోని స్మార్ట్‌మీటర్‌కు, అదానీ కంపెనీకి వైర్‌లెస్ ద్వారా అనుసంధానం చేస్తారు. కంట్రోల్ మొత్తం ప్రైవేటు సంస్థ చేతిలో ఉంటుంది. విద్యుత్ వినియోగాన్ని, డబ్బు వసూళ్లను వారే నియంత్రిస్తారు. పెత్తనం మొత్తం వారిదే. రిమోట్ ద్వారా ఆపరేట్ చేయవచ్చు. ఏ అక్రమానికైనా పాల్పడవచ్చు. మన బిల్లు ఎంతైనా పెంచేయవచ్చు. మన రీడింగ్‌ను అడ్డగోలుగా మార్చవచ్చు. మనం చేయగలిగేదేమీ ఉండదు. ఇప్పటికే టెలి సంస్థలు రిలయన్స్, ఎయిర్‌టెల్ తదితర కంపెనీలు రకరకాల ప్యాకేజీలతో ఇష్టారాజ్యంగా రేట్లు పెంచేస్తున్నాయి. ఫిర్యాదులపై స్పందన ఉండదు. రేపు కరెంటు గతీ అంతే.
ఇంతే కాదు విద్యుత్ ఉత్పత్తి ఇప్పటికే సగభాగం బడా కంపెనీల చేతుల్లోకి వెళ్ళిపోయింది. ఇప్పుడు పంపిణీ కూడా అదానీ వంటి బడా కంపెనీలు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, నిర్వహణ ద్వారా ప్రవేశిస్తాయి.మన సొమ్ముతో ప్రభుత్వం వేసిన విద్యుత్ లైన్లు, స్తంభాల నుండి ప్రైవేట్ కంపెనీలు మనకు విద్యుత్ సరఫరా చేస్తాయి. స్మార్ట్ మీటర్లు బిగిస్తాయి. బిల్లులు వసూలు చేసుకుంటాయి. వినియోగదారులకే కాదు, ఉద్యోగులకు కూడా భద్రత, రక్షణ ఉండవు.కేంద్రంలోని బిజెపి, మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు దోచిపెడుతోంది. ప్రభుత్వ సంస్థలను తెగనమ్ముతోంది. అందులో భాగంగానే విద్యుత్ రంగంలోనూ సంస్కరణలను ప్రవేశపెట్టింది. కరోనా వంటి కష్ట కాలంలోనూ ఈ సంస్కరణల అమలుకు కర్కశంగా పూనుకున్నది. కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణలు చేయడానికి పూనుకుంటున్నది. చట్టం మార్పులు చేయక ముందే నిబంధనలను అడ్డగోలుగా మార్చేసింది. ఆత్మ నిర్భర్ భారత్ పేరుతో అప్పులు, నిధులు ఎరచూపి రాష్ట్ర ప్రభుత్వాలను లొంగదీసుకున్నది. నాటి వైసిపి, జగన్ ప్రభుత్వం ప్రమాదకర సంస్కరణలను గుడ్డిగా ఆమోదించింది. నేడున్న టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం.. గత వైసిపి ప్రభుత్వ బాటలోనే మోడీ కనుసన్నల్లో సాగుతోంది. దేశంలోని వినియోగదారులందరికీ స్మార్ట్ మీటర్లు మూడు సంవత్సరాల్లో బిగించాలని 2021 ఆగస్టు 17న కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీచేసింది. విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణ, ఉచిత విద్యుత్ పథకాల తొలగింపు, పేదలకు తక్కువ రేటుకి విద్యుత్ అందించే క్రాస్ సబ్సిడీ విధానం రద్దు, అందరికీ ఒకటే స్లాబ్, స్మార్ట్ మీటర్లు బిగించాలని కేంద్రం తాఖీదులు ఇచ్చింది. అందుకు ఆర్డిఎస్ఎస్ (రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్) పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పాపాలకు ప్రధాన బాధ్యత కేంద్రం, బిజెపి, మోడీదే. నాటి వైసిపి, బిజెపి ప్రభుత్వాలు కుమ్మక్కు అయ్యి రాష్ట్రంలోని 18 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగింపుకు రంగం సిద్ధం చేశారు. ఒక్కొక్క మీటరు ఖర్చు, నిర్వహణ కలిపి రూ.35 వేల రేటు నిర్ణయించారు. ఇదొక భారీ కుంభకోణం. అదానీకి, తమ బినామీ కంపెనీ షిరిడి సాయి ఎలక్ట్రికల్ సంస్థలకు రూ.13,252 కోట్ల కాంట్రాక్టులు కట్టబెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆగ్రహించారు. ఇక గత్యంతరం లేని స్థితిలో పంపు సెట్లకు మీటర్లబిగింపు తాత్కాలికంగా ఆగింది. దొడ్డి దారిన మరో రూపంలో ఉచిత విద్యుత్ కు ఎసరు పెట్టటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వ్యవసాయానికే కాకుండా నివాస గృహాలకు, షాపులకు, సంస్థలకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించడానికి వైసిపి పాలనలోనే గుట్టు చప్పుడు కాకుండా టెండర్లు పిలిచారు. తొలి దశలో 41 లక్షల మీటర్లు బిగించడానికి అదానీకి కాంట్రాక్టులు కట్టబెట్టారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టాలని నాడు లోకేష్ యువ గళం పాదయాత్రలో పిలుపునిచ్చారు. టిడిపి నేతలు హైకోర్టులో కేసులు వేశారు. నేడు అదే టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం మీటర్లను బిగించడం మోసపూరితం, నమ్మకద్రోహం.స్మార్ట్ మీటర్లపై పాలకులు, అధికారులు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. ముందు కార్యాలయాలకే అన్నారు. ఆ తర్వాత షాపులతో ఆగుతుందన్నారు. ఇప్పుడు ప్రతి ఇంటికి బిగిస్తున్నారు. అయితే ప్రజలను మోసం చేయటానికి ముందుగా అమృత్ పథకం అమలు జరుగుతున్న నగరాలకే పరిమితం అని, కొన్ని జిల్లాలలో 200 యూనిట్ల పైన వినియోగించే ఇళ్ళకే బిగిస్తామని, మరికొన్ని చోట్ల అపార్ట్‌మెంట్ల వరకే పెడతామని%%ఇలా పలు రకాల మాటలతో వంచిస్తున్నారు. గతంలో 18 లక్షల వ్యవసాయ పంపుసెట్ల మీటర్లకు, నేడు 41 లక్షల నివాసాల మీటర్లకు కాంట్రాక్టులు ఇచ్చారు. తరువాత దశలవారీగా ప్రతి ఇంటికి మీటర్ బిగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు ఇచ్చాయి. నాడు వైసిపి, నేడున్న కూటమి ప్రభుత్వాల విజ్ఞప్తి మేరకు విద్యుత్ నియంత్రణ మండలి నిబంధనలు, రెగ్యులేషన్‌లకు సవరణలు చేసింది (గెజిట్ నంబర్ 921, 923, 924 తేదీ.25-2-2025). అందులో ప్రతి ఇంటికి మీటర్ బిగించాలని పేర్కొన్నారు. మీటర్ బిగించి తొలుత పాత పద్ధతిలోనే బిల్లులు వసూలు చేస్తారు. అన్ని ఇళ్లకు బిగించిన తర్వాత ప్రీపెయిడ్ పద్ధతి అమల్లోకి వస్తుంది. మీటర్ ఉచితమని నమ్మబలుకుతున్నారు. కానీ 93 వాయిదాలలో నెలవారీ బిల్లులలో వసూలు చేసుకునే ఒప్పందాలు అయిపోయాయి. మీటర్ ఖర్చు వినియోగదారుడే భరించాలని లేదా అద్దె రూపంలో వసూలు చేయాలని సవరించిన నిబంధనలలో స్పష్టంగా పేర్కొన్నారు.
స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ చోరీ ఆగుతుందని, విద్యుత్ నష్టాలు తగ్గుతాయని, బిల్లుల ఎగవేత ఆగుతుందని చెప్పే మాటలన్నీ బూటకమే. బడా సంస్థలకు, కొత్తగా పెట్టే కంపెనీలకు విద్యుత్ రాయితీలు ప్రభుత్వాలు ప్రకటించాయి. తక్కువ రేటుకు వీరికి విద్యుత్ ఇస్తారు. స్మార్ట్ మీటర్ల వలన ఆదాయం పెరిగేది అదానీకి, కార్పొరేట్లకు మాత్రమే. నష్టపోయేది మాత్రం ప్రజలే.ఇప్పటికే పెరిగిన విద్యుత్ బిల్లులతో సామాన్య జనం గగ్గోలు పెడుతున్నారు. కరెంటు చార్జీలు పెంచేది లేదని, బాదుడు ఆపుతామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. 9 నెలల్లోనే రూ.15,485 కోట్ల సర్దుబాటు చార్జీల భారం మోపింది. 4 రకాల అదనపు సర్దుబాటు చార్జీలు, 2019, 22, 23, సంవత్సరాల్లో వినియోగించిన కరెంటుపై మళ్లీ అదనంగా బాదుతున్నారు. ఈ బాదుడుకి స్మార్ట్ మీటర్ల దోపిడీ తోడయ్యింది. విద్యుత్ రంగం ప్రభుత్వం చేతిలో ఉంటే అడగటానికైనా అవకాశం ఉంటుంది. అదాని వంటి బడా కంపెనీల చేతిలోకి వెళితే మనం ప్రశ్నించే అవకాశం కోల్పోతాం.ఈ భారాలకు కారణం మీరంటే, మీరని వైసిపి, తెలుగుదేశం పార్టీలు ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నాయి. ఈ భారాలకు, స్మార్ట్ మీటర్ల బాగోతానికి, అదాని, కార్పొరేట్ల దోపిడీకి బాధ్యత..బిజెపి, టిడిపి, జనసేన, వైసిపి అందరిది. వీరందరూ దోషులే. 7 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని ఆదానీ సంస్థకు "సెకి" సంస్థ ద్వారా కట్టబెట్టారు. రూ.1750 కోట్ల జగన్ ప్రభుత్వం లంచాలు తీసుకుని ఈ ఒప్పందం చేసిందని అమెరికా కోర్టులో సాక్ష్యాధారాలతో విచారణ జరుగుతున్నది. అయినా చంద్రబాబు ప్రభుత్వం జగన్, అదానీ పైన కనీసం కేసు కూడా పెట్టలేదు. చర్యలు తీసుకోలేదు. ఈ ఒప్పందం వలన రాబోయే 25 ఏళ్లలో రూ.లక్షా 20 వేల కోట్ల భారం ప్రజలపై పడుతుందని చెప్పిన చంద్రబాబు ఈ అక్రమ ఒప్పందాన్ని కొనసాగించటం సిగ్గుచేటు. టిడిపి, జనసేన, వైసిపి, బిజెపి కుమ్మక్కయ్యాయి. తమ అవినీతిని కాపాడుకుంటున్నారు. అదానీని రక్షిస్తున్నారు. ప్రజలను పీడించుకు తింటున్నారు. వీరందరిదీ ఒకటే దారి.ఇలా భరించాల్సిందేనా? మరో మార్గం లేదా? కచ్చితంగా మార్గం ఉంది. ప్రజలందరూ చైతన్యవంతులు అవ్వాలి. స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే ఉమ్మడిగా ఎదుర్కోవాలి. తిప్పి కొట్టాలి. రైతులు తిరగబడితే పంపు సెట్లకు మీటర్లు ఆగాయి. ఢిల్లీలో రైతులు పోరాడితే కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణలు ఆగాయి. పలు రాష్ట్రాలలో విద్యుత్ ఉద్యోగులు పంపిణీ ప్రైవేటీకరణపై సమ్మెలు, ఆందోళనలు చేయగా ప్రభుత్వాలు వెనకంజ వేశాయి. రాష్ట్రంలో పోరాడితే చెత్త పన్ను రద్దయింది. ముందే మేలుకుందాం. స్మార్ట్ మీటర్లను అడ్డుకుందాం. ఇళ్లకు స్మార్ట్ మీటర్లను ప్రభుత్వం ఆపాలి. షాపులకు, సంస్థలకు పెట్టిన మీటర్లు తొలగించాలి. సర్దుబాటు చార్జీల భారం రద్దు చేయాలి. విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలి. ప్రజా వ్యతిరేక సంస్కరణలు ఆపాలి. విద్యుత్ ప్రమాదాలపై తొలి నుండి సిపిఎం, వామపక్షాలు పోరాడుతున్నాయి.

# అమెరికన్ అణు రియాక్టర్లు -ప్రమాదంలో ప్రజా ప్రయోజనాలు

అణు ఇంధన రంగంలో అమెరికన్ ప్రైవేటు పెట్టుబడులకు మార్గం సుగమం చెయ్యడానికి వీలుగా మోడీ ప్రభుత్వం మన చట్టాలను సవరించేందుకు సిద్ధపడుతున్నదని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (మే 19), తదితర వార్తా పత్రికలు వెల్లడిచేశాయి. అణు ఇంధన ప్లాంట్ల నిర్మాణానికి అవసరమైన యంత్ర సాధనాల దిగుమతులతో పాటు ప్రతిపాదిత ప్లాంట్ల యాజమాన్య హక్కుల విషయమై కూడా చట్టాలలో మార్పులు తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని వార్తా మాధ్యమాలు వివరించాయి. అణు ప్రమాదాలు సంభవిస్తే పౌర నష్టాలను భరించడానికి ఉద్దేశించిన 2010 నాటి చట్టం, అణు ఇంధన శక్తి చట్టం-1962లో సర్కారు వారు సవరణలు తీసుకు రానున్నారని ఆ వార్తా కథనాలు సూచిస్తున్నాయి. పార్లమెంట్‌ను ఉద్దేశించి నిర్మలా సీతారామన్ చేసిన బడ్జెట్ ప్రసంగంలో ఉదహరించినట్లు అణు ఇంధన రంగంలో ప్రైవేటు పెట్టుబడులు అవసరం అయ్యాయని, కొత్తగా నెలకొల్పనున్న చిన్న తరహా అణు రియాక్టర్ల కేంద్రాల (యస్.యం.ఆర్) యాజమాన్య హక్కులు ప్రైవేట్ సంస్థలకు దఖలు పరచడానికి అనువుగా 1962 నాటి అణు ఇంధన శక్తి చట్టాన్ని కూడా మోడీ సర్కారు సవరించే అవకాశం ఉన్నదని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక నివేదించింది.అణు ఇంధనానికి సంబంధించిన రెండు చట్టాలలో తీసుకురానున్న సవరణలు ఎవరికి ప్రయోజనం కలిగిస్తాయన్న ప్రశ్నతో పాటు అణుశక్తి కేంద్రాల స్థాపనలో మన దేశానికి లేని, అమెరికా దగ్గర ఉన్న ప్రత్యేకమైన నైపుణ్యం ఏమిటని కూడా మనం ప్రశ్నించాలి. అణుశక్తి ఉత్పత్తిలో అమెరికన్ ప్రైవేటు కంపెనీలు ఈ మధ్య కాలంలో సాధించిన మనం ఎరుగని ప్రత్యేక ప్రగతి ఏమన్నా ఉన్నదా? ఉంటే తప్పకుండా మనం అలాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి మన పౌర నష్టాల పరిహార చట్టాన్ని పలుచన చేస్తున్నాం అన్నా%%దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఈ నాటి వరకు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అణు ఇంధన రంగాన్ని ప్రైవేటు యాజమాన్యానికి అప్పగిస్తున్నాం అన్నా అర్థం ఉండేదేమో. అలాంటి అవకాశాలు ఏమీ లేకుండానే మనం అమెరికన్ ప్రైవేటు వ్యాపార ప్రయోజనాల కోసం ఇంత ఉదారంగా మినహాయింపులు ఇవ్వడానికి దేనికి తహతహలాడుతున్నాం? ప్రజా ప్రయోజనాలకు, భద్రతకు నికరమైన రక్షణ కల్పించే చర్యలు చేపట్టకుండా హానికరమైన ఉత్పత్తుల తయారీకి ప్రైవేటు పరిశ్రమలకు అనుమతి ఇచ్చిన మూలంగా చవిచూసిన దారుణ పర్యవసానాలు ఏమిటో భోపాల్ విష వాయువుల ప్రమాదానంతరం మనం అనుభవించాం. చెర్నోబిల్ (రష్యా), ఫుకుషిమా (జపాన్) అణు కేంద్రాలలో ప్రమాదాలు సంభవించినప్పుడు, ఆ ప్రమాద తీవ్రత భోపాల్ విష వాయు ఉదంతం మాదిరి స్థానికానికే పరిమితం కాకుండా జాతీయంగా, అంతర్జాతీయంగా కూడా పెను ప్రభావం చూపిస్తాయి. ఆ ప్రభావాలు సుదీర్ఘ కాలంపాటు వెంటాడతాయి.ఇప్పుడు ఒక్కో ప్రశ్నకు తగిన జవాబు ఏమిటో పరిశీలిద్దాం. ప్రస్తుతం అమెరికన్ ప్రైవేటు అణు పరిశ్రమలు మన దేశానికి ఆధునిక సాంకేతిక ఉత్పత్తి పరిజ్ఞానాన్ని అందివ్వనున్నాయా? మన దగ్గర లేని ఏ సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవడానికి మనం రూపొందించుకున్న పౌర నష్ట పరిహారాల చట్టాన్ని సడలించాలనుకుంటున్నాం? మనం ఉదారంగా ఏ అమెరికన్ కంపెనీలకు ఇంత భారీ రాయితీలు ఇవ్వడానికి సిద్ధపడుతున్నాం? అమెరికా గత 25 సంవత్సరాలలో కేవలం మూడంటే మూడు, అణు కేంద్రాలను నెలకొల్పి వినియోగంలోకి తెచ్చుకున్నది. టెన్నిస్ వ్యాలీ అథారిటీ ఆధ్వర్యంలో వాట్స్ బార్ యూనిట్-2ను 2016లో వినియోగంలోకి తీసుకు వచ్చింది. తదనంతరం జార్జియాలో ఓగ్‌టెల్ యూనిట్1, యూనిట్2 పేరిట మరో రెండు అణు కేంద్రాలను వరుసగా 2023, 2024 సంవత్సరాలలో వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ మూడు అణు కేంద్రాలను 'వెస్టింగ్ హౌస్' అనే ప్రైవేటు అమెరికన్ కంపెనీ నెలకొల్పింది. 2023లో వినియోగంలోకి వచ్చిన ఓగ్ టెల్ యూనిట్ 1 నిర్మాణం పూర్తి చేయ్యడానికి 'వెస్టింగ్ హౌస్' కంపెనీకి పదిహేనేళ్ళ సమయం పట్టింది. నిర్మాణ వ్యయం తొలి అంచనాల కన్నా రెట్టింపయి 37 బిలియన్ డాలర్లు ఖర్చు చేయాల్సి వచ్చింది.దక్షిణ కరోలినా రాష్ట్ర ఎలక్ట్రిక్ అండ్ గ్యాస్ అథారిటీ కూడా ఇదే 'వెస్టింగ్ హౌస్' కంపెనీకి రెండు ఎ.పి 1000 యూనిట్ల అణు కేంద్రాల నిర్మాణానికి కాంట్రాక్ట్ ఇచ్చింది. ఈ రెండు కేంద్రాలు 2020 నాటికి వినియోగంలోకి రావాలి. కానీ వెస్టింగ్ హౌస్ కంపెనీ ఈ అణు కేంద్రాల నిర్మాణానికి 9 బిలియన్ డాలర్లు ఖర్చు చేశాక ఇక తమ వల్ల కాదని చేతులు ఎత్తేసింది. ఆర్థిక సమస్యల రీత్యా దివాళా తీసి తిరిగి దివాళా చట్టం చాప్టర్ 11 కింద రక్షణ పొంది 2018లో మరలా ఉనికిలోకి వచ్చింది. అణు కేంద్రాల నిర్మాణంలో పక్కా డిజైన్లు, పటిష్టమైన ప్రణాళిక, పరిమిత వ్యయం, నిర్ధారిత సమయంలో ప్రాజెక్టులు పూర్తి చేయడం అమెరికన్ కంపెనీలకు పెట్టింది పేరనేది కేవలం ప్రచార పటాటోపం అని వెస్టింగ్ హౌస్ రుజువు చేసింది.అణు కేంద్రాల నిర్మాణంలో బాగా పేరు మోసిన రెండు అమెరికన్ ప్రైవేటు కంపెనీలైన జి.ఇ, వెస్టింగ్ హౌస్‌లు దివాళా తీసిన కంపెనీలే. జి.ఇ కంపెనీ అణు విభాగాన్ని జపాన్‌కు చెందిన హిటాచీ కంపెనీ స్వాధీనం చేసుకుంటే, ఉత్తర అమెరికాలో అతి పెద్ద ఇంధన వ్యాపార సంస్థ అయిన కెనడాకు చెందిన బ్రూక్‌ఫీల్డ్ కంపెనీ వెస్టింగ్ హౌస్ అణు విభాగాన్ని స్వాధీనం చేసుకున్నది.

# ఆడేందుకు అన్ని అర్హతలు ఉన్నా.. ఆడడానికి వెళ్లేందుకు ఆర్థిక స్తోమత లేదండి..



**కొల్లాపూర్ జూన్ 9 (ఈ రోజు తెలంగాణ ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్)** తమ కు తైక్వాండో పోటీలలో పాల్గొనేందుకు అన్ని అర్హతలు ఉన్నా..? ఆహ్వానాలున్నా..? ఎక్కడో దూర ప్రాంతాలలో నిర్వహించే పోటీలకు వెళ్లి ఆడేందుకు పథకాలు సాధించేందుకు తమకు ఆర్థిక స్తోమత లేదని కొల్లాపూర్ ప్రాంతం లోని తైక్యా%శీ%డో లో నైపుణ్యమున్న విద్యార్థులు వాపోవుతున్నారు. టాలెంట్ కొండంత, ఆర్థిక పరిస్థితులు గోరంత ఉన్న తాము ఎక్కడో దూరాన నిర్వహించే తైక్వాండో పోటీలకు వెళ్లి పథకాలు సాధించేందుకు దాతలు తమకు ఆర్థిక సహాయాలు అందించాలని కొల్లాపూర్ ప్రాంతం లో తైక్యాండో లు శిక్షణ పొంది ఉన్న రమ్య,అజిత్, పాండు లు దాతలు ఇచ్చే ఆర్థిక సహాయల కొరకై ఎదురు చూస్తున్నారు. మే నెల 31, జూన్ 1వ తేదీ వరకు ఘట్కేసర్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో రమ్య అజిత్ పాండు లు పాల్గొని నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గానికి గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రం లోని హరిద్వార్ లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన అర్హత, ఆహ్వానము ను సంపాదించి ఉన్నారు. కానీ వారి ఆర్థిక పరిస్థితులు సరి గా లేక హరిద్వార్లో నిర్వహించే జాతీయస్థాయి పోటీలలో పాల్గొనలేనందుకు వెళ్లలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. దాతలు ఎవరైనా సహకరిస్తే జాతీయ స్థాయి లో కష్టపడి ఆడి కొల్లాపూర్ నియోజక వర్గానికి రమ్య అజిత్ పాండు లు పేరు ప్రఖ్యాతలు సంపాదించి పెడతారని రమ్య అజిత్ పాండు లకు తైక్వాండో శిక్షణ లు ఇచ్చిన కోచ్ చెనమోని భాస్కర్ యాదవ్ తెలిపారు. రమ్య , అజిత్ , పాండు లు ఉత్తరప్రదేశ్లోని హరిద్వార్ కు వెళ్లి తైక్వాండో పోటీలలో ఆడి కొల్లాపూర్ కు పథకాలు సాధించాలంటే ఆర్థిక సహకారం అందించే దాతలు ఎవరైనా ఉంటే 7893142810 ఫోన్ చేయ వలసిందిగా తైక్వాండో విద్యార్థులు రమ్య అజిత్ పాండు లు వారి కోచ్ చెన మోని భాస్కర్ యాదవు లు దాతలకు విజ్ఞప్తి చేశారు.

# బీసీ వర్గ వాకాటి శ్రీహరికి మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు ముఖ్యమంత్రికి అభినందనలు.. బేరి రామచంద్ర యాదవ్.



**శేరిలింగంపల్లి జూన్ 9 ఈరోజు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** బీసీ వర్గానికి చెందిన వాకాటి శ్రీహరి ముదిరాజ్ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు స్థానిక సంస్థల సర్పంచి నుండి హైదరాబాద్ మేయర్ వరకు ఎన్నికలు జరిపించాలని వారు డిమాండ్ చేశారు, కల్పించినందుకు, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ అభినందించారు, రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడి ఒకటిన్నర సంవత్సరాలు గడిచిన స్థానిక సంస్థల ఎన్నికలు జరగడం లేదని రామచందర్ యాదవ్ మాట్లాడుతూ జూలై నెలలో తప్పనిసరి లోకల్ బాడీ ఎన్నికలు జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కార్యవర్గ సమావేశంలో ఎన్నికల గురించి సామాజిక రాజకీయ ఆర్థిక న్యాయం కొరకు నిర్ణయం మేరకు పోరాటం చేయవలసి వస్తుందని డిమాండ్ చేశారు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సాయంతో ఇందిరాపార్క్ వద్ద పదివేల మందితో ధర్నా నిర్వహిస్తామని బేరి రామ్ చందర్ యాదవ్ వ్యాఖ్యానించారు, ఈ కార్యక్రమంలో బిసి నేతలు. మహిళా కాంగ్రెస్ నాయకులు క్షత్రియ రాజులు లలిత, నల్లగండ్ల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ముదిరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# రియల్ ఎస్టేట్ లాభాల రహస్యం.. హౌస్ ఫ్లిప్పింగ్ అంటే ఏంటి.. దీంతో డబ్బులెలా సంపాదించొచ్చు?



రియల్ ఎస్టేట్ ను వ్యాపారంగా మార్చుకుని డబ్బులు సంపాదిస్తున్నవారు ఎంతో మంది ఉన్నారు. ఇందులో కొత్త పోకడలు ఎన్నో వచ్చాయి. బడ్జెట్‌తో కూడిన హౌస్ ఫ్లిప్పింగ్ అనేది ఒక తెలివైన పెట్టుబడి వ్యూహం. ఇది ఎక్కువ డబ్బు ఖర్చు చేయకుండా గణనీయమైన లాభాలను సంపాదించడంలో సహాయపడుతుంది. అయితే అసలు బడ్జెట్ ఫ్లిప్పింగ్ అంటే ఏమిటి? ఇది ఎలా పనిచేస్తుంది? దీని ద్వారా డబ్బులు ఎలా సంపాదించుకోవచ్చు అనే విషయాలను పరిశీలిద్దాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సాధారణంగా ఇల్లు కొనడం దాన్ని మంచి ధర పలికినప్పుడు తిరిగి అమ్మేయడం అనే పద్ధతి ఇటీవల మంచి పెట్టుబడి అవకాశంగా పరిగణించబడుతుంది. భారతదేశంలో, హౌస్ ఫ్లిప్పింగ్ అనేది చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అంటే తక్కువ విలువ కలిగిన ఇళ్లను లేదా ఆస్తులను కొనుగోలు చేయడం, వాటిని మరమ్మత్తు చేయడం, ఆపై లాభానికి విక్రయించడం అనే పెట్టుబడి పద్ధతి చాలా దృష్టిని ఆకర్షిస్తోంది. సాంప్రదాయకంగా ధనవంతుల వ్యాపారంగా భావించినప్పటికీ, ఆలోచనాత్మకంగా, వ్యూహాత్మకంగా చేస్తే తక్కువ బడ్జెట్‌లో కూడా ఇళ్లను ఫ్లిప్ చేయడం సాధ్యమే. తక్కువ డిమాండ్ ఉన్న స్థలాలకు, ఇళ్ళకు చిన్నపాటి మరమ్మతులు, ఇంటీరియర్ వంటి సౌకర్యాలు కల్పించి దానికి భారీ డిమాండ్ ను కల్పించవచ్చు. స్వల్ప మరమ్మత్తు పనులు మాత్రమే అవసరమయ్యే, తక్కువ ఖర్చుతో కూడిన గృహ మెరుగుదలలు భారీ లాభాలను తెస్తాయి.

తక్కువ ఖర్చుతో హౌస్ ఫ్లిప్పింగ్‌లో విజయానికి ముఖ్యమైన నియమం సరైన పెట్టుబడి ఆస్తులను ఎంచుకోవడం. బడ్జెట్-ఫ్రెండ్లీ ఫ్లిప్పింగ్‌లో, తక్కువ ధర ఉన్న ప్రాంతంలో, భవిష్యత్తులో అభివృద్ధి చెందుతుందని నమ్మకం ఉన్న ఇంటిని కొనుగోలు చేయడం ఉత్తమ సందర్భం. ఇండోర్, జైపూర్, కోయంబత్తూర్ వంటి టైర్ 2, టైర్ 3 నగరాలకు డిమాండ్ పెరుగుతోంది. ఇతర ప్రముఖ నగరాలతో పోలిస్తే వాటి ధరలు తక్కువగా ఉండటమే దీనికి కారణం. బ్యాంకులు విక్రయించే ఆస్తులు లేదా ఇంటి యజమానులు స్వయంగా అమ్మకానికి ఉంచే ఆస్తుల ద్వారా వాస్తవిక ఒప్పందాలు బడ్జెట్‌లో కొనుగోలుదారులకు అవకాశాలను సృష్టిస్తాయి. కాంట్రాక్టర్‌లు లేదా రియల్ ఎస్టేట్ ఏజెంట్లతో జాయింట్ వెంచర్లు చేయడం వల్ల ఆర్థిక భారంపై కొంత రిస్క్‌ను తగ్గించుకోవచ్చు, ఎందుకంటే వారికి అధిక ముందస్తు పెట్టుబడి అవసరం లేదు అని నిపుణులు చెప్తున్నారు. సాధారణంగా హౌస్ ఫ్లిప్పర్లు ముఖ్యమైన నిర్మాణ మార్పులు చేయకుండా, కాస్మెటిక్ మార్పులపై దృష్టి పెట్టడం ద్వారా లాభాలను సంపాదిస్తారు. మెరుగైన లైటింగ్, తాజా ఇంటీరియర్ పెయింట్, అప్‌గ్రేడ్ చేసిన ఫ్లోర్‌లు, ప్రాథమిక మరమ్మత్తులు వంటి సాధారణ పునరుద్ధరణలు ఆస్తి రూపాన్ని మెరుగుపరచడంలో చాలా సహాయపడతాయి. ఈ సాధారణ, సరసమైన మార్పులు హౌస్ ఫ్లిప్పర్‌లకు తక్కువ ఆర్థిక పెట్టుబడితో వేగవంతమైన పునఃవిక్రయాన్ని సాధించడానికి వీలు కల్పిస్తాయి. పునరుద్ధరణ ఖర్చులను కనిష్టంగా ఉంచుతూ ఆస్తి రూపాన్ని మెరుగుపరచడం లక్ష్యం.

ఏ ఇతర ప్రయత్నం వలెనే, భారతదేశంలో హౌస్ ఫ్లిప్పింగ్‌కు దాని స్వంత సవాళ్లు ఉన్నాయి. అతిపెద్ద సమస్యలలో ఒకటి నిధులు, ఎందుకంటే బ్యాంకులు ఫ్లిప్పింగ్ ప్రయోజనాల కోసం గృహ రుణాలను ఇవ్వడానికి విముఖత చూపుతాయి. ఇది చాలా మంది పెట్టుబడిదారులను తమ వ్యక్తిగత పొదుపులను ఉపయోగించుకోవడానికి లేదా ప్రైవేట్ ఫైనాన్సింగ్ కోసం వెతకడానికి బలవంతం చేస్తుంది. చట్టపరమైన సమస్యల సంక్లిష్టత యాజమాన్య వివాదాలు, భూమి టైటిల్ సమస్యలను నివారించడానికి తగిన శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని పెంచుతుంది. అంతేకాకుండా, ముఖ్యంగా మెట్రోపాలిటన్ నగరాల్లో మార్పులు చేయడానికి రెగ్యులేటరీ అనుమతి పొందడానికి సమయం పడుతుంది. ఇది మొత్తం వ్యయానికి తోడవుతుంది. అదనంగా, మార్కెట్ యొక్క అనూహ్యత, ఆర్థిక మందగమనాలు పునఃవిక్రయ విలువ, లాభ మార్జిన్‌ల విషయంలో ప్రమాదకరంగా మారవచ్చు. లాభదాయకమైన హౌస్ ఫ్లిప్పింగ్ వైపు మార్గం అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, వ్యూహాత్మకంగా చేస్తే లాభం కోసం ఇళ్లను ఫ్లిప్ చేయడం సాధ్యమే. మంచి మార్కెట్ పరిజ్ఞానం, సమర్థవంతమైన ఆస్తి ఎంపిక, పునరుద్ధరణ అమలు ఉన్న పెట్టుబడిదారులు గొప్ప లాభాలను సాధించగలరు. భారతదేశంలో రియల్ ఎస్టేట్ మార్కెట్ అభివృద్ధి చెందుతున్నందున, తక్కువ ఖర్చుతో కూడిన హౌస్ ఫ్లిప్పింగ్ రియల్ ఎస్టేట్ పెట్టుబడిలో ప్రారంభకులకు గొప్ప అవకాశం.

## అంగరంగ వైభవంగా అమ్మ భగవాన్ కళ్యాణ మహెూత్సవం

- సాంప్రదాయబద్ధంగా తంతు కళ్యాణ ఘట్టం

- అన్నదాన వితరణ



**గన్నేరు వరం: ఈరోజు తెలంగాణ, జూన్ 9(ముడికే రమేష్ యాదవ్ ):** గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామ శ్రీ సర్వ దేవ పరం కరుణ పరం జ్యోతి అమ్మా భగవాన్ అద్భుతాల మందిరంలో కళ్యాణం అంగరంగ వైభవంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. వరుడు భగవాన్, వధువు అమ్మ భగవతి భక్తులు రెండు జట్లుగా చేరి హిందూ సాంప్రదాయ బద్ధంగా కళ్యాణ తంతులను నిర్వహించారు. భగవాన్ కు కన్యాదానం చేశారు. తలపై జీలకర్ర బెల్లం పెట్టి వేద మంత్రోచ్చారణ లో అమ్మ భగవతి మెడలో భగవాన్ తాళి కట్టారు. తలంబ్రాలు పోసే ఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మ భగవాన్లకు నక్షత్ర మంగళహారతి ఇచ్చారు. ఈ కళ్యాణ మహెూత్సవానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయగా వారి పేరు మీద సంకల్పం తీసుకొని ప్రార్థన చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు దాతలు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మాదాపూర్ అమ్మ భగవాన్ డివిజన్ ఇన్ చార్జీ సతీష్ రెడ్డి, టెంపుల్ ఇన్ చార్జీ తోట రామచంద్రారావు మంజు వాణిజీ , ఖాసిం పేట గ్రామ ధర్మ సంస్థాపక ప్రచార సేవక్ ఓరుగంటి సంపత్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పర్సనల్ లోన్ కోసం చూస్తున్నారా? అయితే ఇలా ఆన్‌లైన్‌లో పొందితే ప్రయోజనాలెన్నో..!



ఆర్థిక అవసరాలకు పర్సనల్ లోన్లు ఉత్తమ పరిష్కారం. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం ద్వారా, మీరు సమయం ఆదా చేసుకోవచ్చు, వేగవంతమైన ఆమోదం పొందవచ్చు, తక్కువ పత్రాలతో పని పూర్తి చేయవచ్చు. పారదర్శకత, రియల్-టైమ్ అప్‌డేట్‌లు కూడా లభిస్తాయి. ఆన్‌లైన్ పర్సనల్ లోన్ దరఖాస్తు ప్రక్రియ సులభం, సమర్థవంతం, సౌకర్యవంతంగా ఉంటుంది.%భవిష్యత్తులో తలెత్తే ఏవైనా అత్యవసర పరిస్థితులకు మిమ్మల్ని సిద్ధం చేస్తుంది కాబట్టి ఆర్థిక ప్రణాళిక ముఖ్యం. కానీ అత్యవసర ఆర్థిక అవసరాలను తీర్చడానికి మీ వద్ద తగినంత పొదుపు లేకపోతే ఏం చేయాలి? అలాంటి పరిస్థితుల్లో చాలా మంది ఎంచుకునే అత్యంత సాధారణ ఆర్థిక పరిష్కారం వ్యక్తిగత రుణం కోసం దరఖాస్తు చేసుకోవడం. మీరు హాస్పిటల్ బిల్లులు చెల్లించాలనుకున్నా? ఉన్నత చదువులు చదవాలనుకున్నా? లేదా ఉన్న రుణాలను క్రమబద్ధీకరించాలనుకున్నా? పర్సనల్ లోన్ బెస్ట్ ఆప్షన్. కానీ మీరు వ్యక్తిగత రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్లాన్ చేస్తుంటే, ఆన్‌లైన్‌లో చేయడం మంచి ఎంపిక కావచ్చు.ఆన్‌లైన్‌లో పర్సనల్ లోన్ కోసం దరఖాస్తు చేసుకోవడం వల్ల కలిగే ఐదు ముఖ్య ప్రయోజనాలుఎప్పుడైనా యాక్సెస్ సౌలభ్యం: పర్సనల్ లోన్ కోసం ఆన్‌లైన్ దరఖాస్తు దరఖాస్తుదారులు బ్యాంకు శాఖలకు బహుళ వ్యక్తిగత సందర్శనల నుండి ఆదా చేయవచ్చు. ఈ ప్రక్రియ ఇబ్బంది లేకుండా ఉంటుంది, ఎందుకంటే పత్రాల సమర్పణ నుండి అప్‌లోడ్ వరకు పూర్తి దరఖాస్తు ప్రక్రియ సాధారణంగా ఆన్‌లైన్‌లో పూర్తవుతుంది. అంతేకాకుండా, ఇది తరచుగా ఆఫ్‌లైన్ ప్రక్రియలతో సంబంధం ఉన్న జాప్యాలను తగ్గిస్తుంది.త్వరిత రుణ పంపిణీ, ఆమోదం: ఆన్‌లైన్ దరఖాస్తులకు సాధారణంగా వేగవంతమైన టర్న్‌రౌండ్ సమయం ఉంటుంది. చాలా బ్యాంకులు అర్హత తనిఖీలకు లోబడి వ్యక్తిగత రుణాలకు తక్షణ ఆమోదాన్ని అందిస్తాయి. కొన్నిసార్లు, మొత్తం ప్రక్రియ 24 గంటల్లో పూర్తవుతుంది.కనీస డాక్యుమెంటేషన్: ఆన్‌లైన్ లోన్ దరఖాస్తులకు సాంప్రదాయ రుణ దరఖాస్తు కంటే తక్కువ కాగితపు పనులు అవసరం. చాలా సార్లు, బ్యాంకులకు ఆన్‌లైన్ పర్సనల్ లోన్ దరఖాస్తు కోసం పాన్ కార్డ్, ఆధార్ కార్డ్, ఆదాయ రుజువు వంటి ప్రాథమిక %ఖ్జ% పత్రాలు మాత్రమే అవసరం.పారదర్శక ప్రక్రియ, రియల్-టైమ్ అప్‌డేట్‌లు: చాలా మంది వ్యక్తులు ఆన్‌లైన్‌లో వ్యక్తిగత రుణాలను ఎంచుకోవడానికి పారదర్శకత మరొక కారణం, రుణగ్రహీతలు రుణ ప్రక్రియ ప్రతి దశకు సంబంధించి రియల్-టైమ్ నోటిఫికేషన్‌లు, హెచ్చరికలను కూడా పొందుతారు.ఆన్‌లైన్ పర్సనల్ లోన్ దరఖాస్తుల ముఖ్య ప్రయోజనాల్లో ఒకటి, అన్ని వివరాలు ముందుగానే అందుబాటులో ఉండటం. ప్రాసెసింగ్ ఫీజుల నుండి తిరిగి చెల్లింపు షెడ్యూల్‌లు, వడ్డీ రేట్ల వరకు, ప్రతిదీ ఒకే చోట అందుబాటులో ఉంటుంది. ఇది ఒక వ్యక్తికి వ్యక్తిగత రుణం అవసరమైతే, దానిని ఆన్‌లైన్‌లో పొందడం సాధారణంగా సౌలభ్యం, వేగం, పారదర్శకత, వశ్యతను అందిస్తుంది.

## దేశంలో అతిపెద్ద రైల్వేస్టేషన్ ఇదే.. ఎన్ని ప్లాట్‌ఫామ్‌లో తెలిస్తే ఆగమే..!



భారతీయ రైల్వేలు ఆధునిక సౌకర్యాలు, విస్తృతమైన కనెక్టివిటీని అందిస్తున్నాయి. భారతదేశంలోని అతిపెద్ద రైల్వే స్టేషన్, వాటి పరిమాణం, సౌకర్యాలు, ప్రాముఖ్యత ఆధారంగా కొన్ని రైల్వే ష్టేషన్లు ఎంతో ప్రసిద్ధి చెందినవిగా ఉన్నాయి. ఈ జాబితా పరంగా భారతదేశంలోని అతిపెద్ద రైల్వేస్టేషన్ ఏదో తెలుసా..? దాని ప్రత్యేకతలు ఏంటంటే..ప్రపంచంలోని అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌లలో ఒకటైన భారతీయ రైల్వేలు అనేక భారీ రైల్వే స్టేషన్లకు నిలయంగా ఉంది.. భారతీయ రైల్వేలు, స్టేషన్లు ప్రయాణీకులకు, సరుకు రవాణాకు ముఖ్యమైన కేంద్రంగా పనిచేస్తాయి. ఆధునిక సౌకర్యాలు, విస్తృతమైన కనెక్టివిటీని అందిస్తున్నాయి. భారతదేశంలోని అతిపెద్ద రైల్వే స్టేషన్, వాటి పరిమాణం, సౌకర్యాలు, ప్రాముఖ్యత ఆధారంగా కొన్ని రైల్వే ష్టేషన్లు ఎంతో ప్రసిద్ధి చెందినవిగా ఉన్నాయి. ఈ జాబితా పరంగా భారతదేశంలోని అతిపెద్ద రైల్వేస్టేషన్ ఏదో తెలుసా..? దాని ప్రత్యేకతలు ఏంటంటే..భారతదేశపు అతిపెద్ద రైల్వే స్టేషన్ పశ్చిమ బెంగాల్‌లో ఉంది. మన దేశంలోనే అతిపెద్ద రైల్వేస్టేషన్‌గా నిలిచింది. దేశంలోనే అతిపెద్దదిగా కోల్‌కతాలోని హౌరా జంక్షన్ నిలిచింది.